సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
గురువారం | 18 జనవరి 2024 | పేజీలు 11

# అనంత నగర పాలక సంస్థ కమిషనర్‌గా మేఘస్వరూప్ బాధ్యతలు

- సమస్యలు అధిగమించి పాలన సాఫీగా సాగేనా?
- అనంతలో ప్లాస్టిక్ నియంత్రణ జరిగేనా..? - అవినీతి అడ్డుకట్ట పడేనా..?



**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అనంత నగర పాలక సంస్థ నూతన కమిషనర్‌గా నియమితులైన మేఘ స్వరూప్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్భంగా సిబ్బంది కమిషనర్ కు అభినందలు తెలియజేశారు. అనంత నగర పాలక సంస్థ నూతన కమిషనర్‌గా నియమితులైన మేఘ స్వరూప్ ముందు పెను సవాళ్లు ఉన్నాయి. వాటన్నింటినీ ఆయన అధిగమించి సాఫీగా విధులు నిర్వహిస్తారా, లేదా అని

మిగతా 2లో

# సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు..

- సభ్యులు లేవనెత్తిన సమస్యలను విచారణ చేసి పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి
- అభివృద్ధి పనుల మంజూరు ఆలస్యం చేయరాదు - జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ
- వాడి వేడిగా సాగిన సమావేశం - గత సమావేశంలో అడిగిన వాటికి పరిష్కారం చూపలేదని సభ్యుల నిలదీత
- ప్రాధాన్యత క్రమంలో పనులకు బిల్లులు మంజూరు చేస్తున్నాం - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను త్వరగా విచారణ చేసి పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, అనంతపురం, కదిరి, పెనుకొండ, రాప్తాడు ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, సిద్దారెడ్డి, మాలగుండ్ల శంకర నారాయణ, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ మీసాల రంగన్న, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, తదితరులు పాల్గొన్నారు. కేవలం సమావేశాలతోనే అధికారులు కాలాన్ని గడిపేస్తున్నారని గతంలో అందించిన నివేదికలకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ సభ్యులు మండిపడ్డారు. దీంతో ప్రధాన సమస్యలపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అధికారులు నోరేళ్లపెట్టారు. ఇలా వ్యవహారం నడుస్తుంటే ప్రజలకు ఏమని సమాధానం చెప్పాలంటే అధికారులను నిలదీశారు.

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంలో సభ్యులంతా ఏదైనా సమస్య ఉంటే రాతపూర్వకంగా అందించాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, దీని ద్వారా త్వరలోనే ఆయా మండలాల్లో అభివృద్ధి పనులు చేపట్టవచ్చన్నారు. ఆయా శాఖల అధికారులు సమావేశం జరిగిన ప్రతిసారి కొత్తగా రాసుకోవడం జరుగుతుందని, గతంలో అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపించారు అనేదానిపై సరైన సమాధానం సభ్యులకు తెలియజేయాలన్నారు. ఎలాంటి రెజ్యులేషన్ లేకుండా గతంలో మాదిరిగా అభివృద్ధి పనులు మంజూరు చేయాలని, ఈ విషయమై తీర్మానం చేస్తున్నామన్నారు. జిల్లాలో పలుచోట్ల ప్రజలు కలిసి అనారోగ్యం భారిన పడుతున్నారని, ప్రజారోగ్యం అంటే అధికారులకు లెక్క లేకుండా పోయిందని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2లో




# సెంట్రల్ యూనివర్సిటీలో.. అవినీతి తిమింగలాలు!!

- నాన్ టీచింగ్ పోస్టుల భర్తీలో అన్నీ అనుమానాలే..
- ప్రకటన లేకుండానే ఉద్యోగాల భర్తీపై రాయలసీమ నిరుద్యోగ హక్కుల సాధన సమితి ఆగ్రహం
- సీఎం, రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఫిర్యాదు
- స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు..

అనంతపురం, మేజర్ న్యూస్ : సెంట్రల్ యూనివర్సిటీలో నియమ నిబంధనలను తుంగలో తొక్కి నాన్ టీచింగ్ పోస్టుల భర్తీలో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారంటూ రాయలసీమ నిరుద్యోగ హక్కుల సాధన సమితి ఆరోపిస్తోంది. ఇదే విషయంపై ముఖ్యమంత్రి, రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉన్నత అధికారులకు వినతితో ఫిర్యాదు చేశామన్నారు. అయినా వారి నుండి స్పందన లేకపోతే మాత్రం రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులను ఐక్యం చేసి ప్రత్యక్ష ఆందోళన దిగుతామని రాయలసీమ నిరుద్యోగ హక్కుల సాధన సమితి హెచ్చరిస్తోంది. ఈ సందర్భంగా ఆ నిరుద్యోగ హక్కుల సాధన సమితి వెంకటేష్ అధ్యక్షులు, కె వినయ్ ఉపాధ్యక్షులు, వి తరుణ్ ప్రధానకార్యదర్శి, జె రాము కోశాధికారి, ఏ శ్రీనివాస్ ,డి రమణ, ఎల్ నళిని, జె. లక్ష్మి కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ..అనంతపురం జిల్లా బుక్కరాయ సముద్రం మండలం రెడ్డి పల్లెలో ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ లోనీ కొందరు అధికారులు, దళారులు కుమ్మక్కై యూనివర్సిటీలో ఉన్నా నాన్ టీచింగ్ పోస్టు లైన జూనియర్ అసిస్టెంట్,రికార్డ్ అసిస్టెంట్, అటెండర్, డ్రైవర్,గార్డినర్, కుక్, హెల్పర్ స్వీపర్,సెక్యూరిటీ గార్డు,ఔట్ సోర్సింగ్ పోస్టులను రాష్ట్రవ్యాప్తంగా ఎటువంటి ఉద్యోగ

మిగతా 2లో

# పదవీకాలం పూర్తి చేసుకున్న జేఎన్టీయూ ఉపకులపతికి సన్మానం..

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం జేఎన్టీయూ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి. రంగ జనార్ధన పదవి కాలం ముగిసిన సందర్భంగా బుధవారం వర్సిటి లోని ఉపకులపతి కాన్ఫ రెన్స్ హాలులో ఉపకులపతి ని రెక్టార్ ఆచార్య యం. విజయ కుమార్ , రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్, యూనివర్సిటీ డైరెక్టర్లు , కళాశాల ప్రిన్సిపాల్ , వైస్ ప్రిన్సిపాల్, హెచ్ ఓ డి లు, యూనివర్సిటీ నాన్ టీచింగ్ సిబ్బంది ఉపకులపతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ తన మూడు సంవత్సరాల పదవి కాలంలో ప్రతి ఉద్యోగి సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఈ మూడు సంవత్సరాల లో యూనివర్సిటీ అబివృద్ధి చేశానని తెలిపారు. జేఎన్టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల 75 సంవత్సరాల వార్షిక కోత్సవాన్ని తన పదవి కాలంలో చేయడం ఈ కళాశాల విద్యార్థిగా గొప్ప అనుభూతి అని తెలిపారు. అనంతరం రెక్టార్ ఆచార్య యం. విజయ కుమార్ మాట్లాడుతూ ఉపకులపతి వర్సిటి ని అందరి సహకారంతో ముందుకు తీసుకేళ్ళారని తెలిపారు. జేఎన్టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల ఎన్ బి ఏ గుర్తింపు రావడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఎన్ఆర్ఐ ఎఫ్ మంచి ర్యాకింగ్ రావడానికి కృషి చేసారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య యం. విజయకుమార్ , రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ , యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య వి.సుమలత , ఆచార్య ఇ. కేశవ రెడ్డి , ఆచార్య కిరణ్మయి ,



మిగతా 2లో

# యువ చైతన్య బస్సు యాత్రకు విశేష స్పందన

- 300 వాహనాల భారీ కాన్వాయ్‌తో బయలుదేరిన జేసీ ప్రభాకర్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల్లో తెలుగుదేశం పార్టీ మరింత బలం చేకూర్చడానికి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి మేలుకో యువత అనే నినాదంతో యువ చైతన్య బస్సుయాత్ర కార్యక్రమం చేపట్టారు. ఈ బస్సు యాత్ర ప్రారంభోత్సవానికి జేసీ ప్రభాకర్ రెడ్డి తోపాటు మున్సిపల్ కౌన్సిలర్లు, జెసి అభిమానులు, టిడిపి కార్యకర్తలతో కలిసి తన నివాసం నుంచి ర్యాలీగా హనుమాన్ విగ్రహం వద్దకు చేరుకొని అక్కడ ప్రత్యేక పూజలు జరిపారు. అక్కడి నుంచి దాదాపు 200 వాహనాలతో భారీ కాన్వాయ్ గా బయలుదేరారు. మొదట షెడ్యూల్ ప్రకారం పెద్దవడుగూరు మండలం నందు మిడుతూరు గ్రామం నుంచి ప్రారంభంమైంది. జెసి కాన్వాయ్ మండలంలో ప్రవేశించడంతో బాణా సంచాలతో, పూలతో ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ బస్సు యాత్ర దాదాపు 13 రోజులపాటు జరగనుంది. యువ చైతన్య బస్సుయాత్రయొక్క ముఖ్యఉద్దేశం వైసీపీ వైఫల్యాలను ఎత్తిచూపుతో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కార్యకర్తల తో కలిసి గ్రామాల పర్యాటన కొనసాగింది.



## బైరెడ్డి సిద్ధార్థరెడ్డి నోరు అదుపులో పెట్టుకో : జనసేన నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడులను విమర్శించే స్థాయి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి లేదని, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని జనసేన నాయకులు విమర్శించారు. బుధవారం స్థానిక రామ్ నగర్ లోని ఆ పార్టీ కార్యాలయంలో జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య మాట్లాడుతూ.. అనంతపురం నియోజకవర్గం నారాయణపురం పంచాయ తీలో వైసిపి నిర్వహించిన ఎద్దుల పోటీల కార్యక్రమానికి హాజరైన బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తన స్థాయికి మించి వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము ధైర్యం లేక వ్యక్తిగత విమర్శలు చేస్తుంటే ఆయన అడుగులకు మడుగులొత్తే బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అంతకుమించి ఇంకేం మాట్లాడతారన్నారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబు గురించి మాట్లాడే అంత సీన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి లేదున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర కార్యదర్శులు అంజి, ఆకుల అశోక్, నాయకులు విజయ్ దేవరయల్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.. మరొకరికి గాయాలు



గుత్తి, మేజర్ న్యూస్ : పట్టణంలోని అనంతపురం రోడ్డులో 44వ జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందగా మరొకరికి తీవ్రగాయాల య్యాయి. మండలంలోని బేతాపల్లి చెందిన ఓబుల నాయుడు అలియాస్ చిన్నోడు (42) రామచంద్ర అనే వారు స్థానిక మండలం తురకపల్లి గ్రామంలో జరిగిన ఊరు దేవరకు వెళ్లారు. కార్యక్రమం చూసుకొని ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి బయలుదేరారు. పట్టణంలోని విరుపాక్ష కన్వర్షన్ హాల్ ఎదురుగా వాహనాన్ని ఏపీఎస్ఆర్టీసీ కి చెందిన బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఓబుల నాయుడు తీవ్రగాయాలతో అక్కడికక్కడే మరణించాడు. తీవ్రంగా గాయపడ్డ రామచంద్రను చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు అదనపు చికిత్సకాయ అతన్ని అనంతపురం ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఘటనపై పోలీసు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని తురకపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం రైలు కింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. జిఆర్పి ఎస్ఐ నాగప్ప, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు తెలిపిన వివరాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని గుత్తి ఆర్ఎస్ లో ఉన్న యూనియన్ బ్యాంక్ ఎదురుగా హొటల్ నిర్వాహకుడు రంగనాయకులు కుమారుడు ఎన్. శివాజీ ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగించేవాడు. మద్యానికి బానిసైన అతడు తరచూ తన భార్యతో గొడవ పడేవాడు. దీంతో అతని భార్య పుట్టింటికి వెళ్ళిపోయింది. మనస్థాపానికి గురైన శివాజీ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

## సెంట్రల్ యూనివర్సిటీలో..అవినీతి తిమింగలాలు!!

మొదటి పేజీ తరువాయి

నియామక ప్రకటన ఇవ్వకుండా రూ, కోట్లలో ముడుపులు పుచ్చుకొని రహస్యంగా పలువురిని ఉద్యోగాల్లో నియమించారని ఆరోపించారు. ఈ విషయం సెంట్రల్ యూనివర్సిటీ అధికారులను ప్రశ్నించగా సమాధానం చెప్పకుండానే మొహం చాటేస్తున్నారని వారు ఆరోపించారు. స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళనలు రాయలసీమ వ్యాప్తంగా విద్యా శాఖ ఆధ్వర్యంలోని రెసిడెన్షియల్ బాలురు, బాలికల పాఠశాల లలో, జిల్లాపరిషత్ మండల పరిషత్ పాఠశాలల లో కూడా ఔట్ సోర్సింగ్ నాన్ టీచింగ్ పోస్టు లు అయిన జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, అటెండర్, గార్డినర్ కుక్, హెల్పార్, గార్డెనర్, సెక్యూరిటీ గార్డ్,పోస్టులను ప్రభుత్వ అధికారులు, ఓ ఎంప్లాయిమెంట్ ఏజెన్సీ నిర్వాహకులు కుమ్మక్కై లోలోపల రహస్యంగా ఉద్యోగాలు భర్తీ చేసి అర్హులైన విద్యావంతులైన నిరుద్యోగులకు అన్యాయం చేశారని ఆవేదన చెందుతున్నారు. ఇదే విషయంపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రికి,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి కి, విద్యా శాఖ కమిషనర్ కి రాయలసీమ లో ఉన్న అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులకు ముకులత హస్తాలతో వందనం చేసి లిఖితపూర్వకంగా పిర్యాదు చేయడం జరిగిందన్నారు. తమ పిర్యాదు పై ఉన్నతంగా ఉన్నత అధికారులు, ప్రభుత్వం స్పందించక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చ రిస్తున్నారు.

## పదవీ కాలం పూర్తి చేసుకున్న జేఎన్టీయూ ఉపకులపతికి సన్మానం..

మొదటి పేజీ తరువాయి

ఆచార్య సి. శోభా బిందు, ఆచార్య పద్మ సువర్ణ , ఆచార్య ఎ. సురేష్ బాబు , ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి , ఆచార్య యన్. విశాలి , ఆచార్య వి. చిత్ర , కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి. సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఇ. అరుణ కాంతి , హెచ్ ఓ డి లు లు, భోధన సిబ్బంది, కోఆర్డినేటర్లు, అడహక్ సిబ్బంది, భోధనేతర సిబ్బంది అవుట్ సోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం జేఎన్టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల కాన్ఫ రెన్స్ హాలు నందు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి. సత్యనారాయణ వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఇ. అరుణ కాంతి ఆధ్వర్యంలో ఉపకులపతి ఆచార్య జి. రంగ జనార్ధనని సన్మానించారు. కళాశాల ఆడిటోరియం లో టీచింగ్ స్టాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపకులపతి ఆచార్య జి. రంగ జనార్ధన ని సన్మానించారు.

## అనంత నగర పాలక సంస్థ కమిషనర్‌గా మేఘ స్వరూప్ బాధ్యతలు

మొదటి పేజీ తరువాయి

ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన కమిషనం ్కు, పాలకవర్గానికి కూల్ వార్ విషయం తెలిసిందే. అయితే కమిషనర్ ముందు నగర పాలక సంస్థలో ప్రజలు పలు సమస్యల పరిష్కారం గాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. అభివృద్ధి కుంటుపడింది కార్యాలయంలో పాలన అస్తవ్యస్తంగా తయారయింది. పట్టణ ప్రణాళిక, రెవిన్యూ ప్రజారోగ్యం ఇలా అన్ని విభాగాల్లోనూ అవినీతి రాజ్యమేలుతోంది. కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులు ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం బహిర్గంగానే కనిపిస్తోంది. కార్యాలయానికి సిబ్బంది సమయాపాలన పాటించడం లేదని విమర్శలు లేకపోలేదు. గతంలో నగరపాలక సంస్థలో డంప్ యార్డ్ మొదలుకొని బ్లీచింగ్ పౌడర్‌లో అక్రమాలు, కార్మికుల పరికరాలు కొనుగోలు సొమ్ము స్వాహా , కౌన్సిల్ సమావేశంలో భోజనం ఖర్చు లక్షల్లో బిల్లు మంజూరు, ఎన్టీఆర్ మార్గంలో ప్లాంటేషన్ పనుల్లో అవినీతి, ప్లాస్టిక్ నియంత్రణ తదితర విమర్శలు నగరపాలక సంస్థ ప్రచారమాధ్యమాల్లో పలు దినపత్రికల్లో కథనాలు ప్రస్తుత ప్రచురితమై అనేక వీమర్శలు ఉన్నాయి.

నగర పాలక సంస్థ పరిధిలో అభివృద్ధి కుంటుపడటంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కనీసం పూర్తిస్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలు కూడా నిర్వహించడం లేదనే కౌన్సిల్ సమావేశంలో అధికార పార్టీ కౌన్సిలర్ లు పలువురు తమ సమస్యగా మారిందని ప్రతిపక్ష గొంతుతెత్తరు . ఈ నేపథ్యంలో కొత్త కమిషనర్ మేఘ స్వరూప్ నియమితులయ్యారు. ఆయనైనా సరే పాలకవర్గం, అధికార వైసీపీ సభ్యులతో చాకచక్యంగా, సమన్వయంతో వ్యవహరించి నగర పాలక సంస్థ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని ప్రజలు కోరుతున్నారు.

## సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు..

మొదటి పేజీ తరువాయి

పలుచోట్ల ఫిల్టర్ బిడ్స్ ఎందుకు మార్చలేదని, టెండర్లు పిలవకపోతే నామినేషన్ పద్ధతిలో పనులు ఇవ్వాలని, ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఓఎమ్ పనులకు సంబంధించి ఎన్ని అగ్రిమెంట్లకు గడువు పెంచారు, అన్ని వివరాలు సభకి తెలపాలన్నారు. గతంలో సస్పెండ్ అయిన సీఈఓతో పలు అగ్రిమెంట్లకు గడవు పొడిగింపు చేశారని, చేసిన అగ్రిమెంట్లు రద్దు చేసి కొత్త అగ్రిమెంట్లు రెగ్యులర్ సీఈఓతో చేయాలని తీర్మానం చేస్తున్నామన్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని సరెండర్ చేయాలన్నారు. సర్వసభ్య సమావేశంలో ఆయా శాఖల అధికారుల దృష్టికి సభ్యులు తీసుకువచ్చిన సమస్యలను వచ్చే సమావేశం నాటికి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.లి

**ప్రాధాన్యత క్రమంలో పనులకు బిల్లులు మంజూరు చేస్తున్నాం – జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ సమావేశంలో కొందరు సభ్యులు పలుచోట్ల అభివృద్ధి పనులు చేయించాము, బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అడగడం జరిగిందన్నారు. ప్రాధాన్యత క్రమంలో పనులకు బిల్లులు మంజూరు చేస్తున్నామన్నారు. పలు పనులు, తాగునీటి పనుల బిల్లులు ఆపలేదని, ఉన్న బడ్జెట్లో నిధులు అందుబాటులో ఉన్న మేరకు ప్రాధాన్యత క్రమంలో బిల్లులు మంజూరు చేస్తున్నామన్నారు. ప్రాధాన్యత మేరకు బిల్లులు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదనపు నిధులు కావాలని ప్రభుత్వాన్ని అడగడం జరిగిందన్నారు. నిధులు వచ్చిన వెంటనే ప్రాధాన్యత క్రమంలో అందిస్తామన్నారు. ప్రజల ఆరోగ్యం, తాగునీరు ప్రాధాన్యత అంశమని, వాటికి అత్యధిక ప్రాధాన్యత తీయడం జరుగుతుందన్నారు. ఓఎమ్ పనులకు సంబంధించి అగ్రిమెంట్లు అన్ని తెప్పించి ఈ నెలలో పరిశీలన చేయాలన్నారు. రహదారుల మరమ్మతులకు సంబంధించి చిన్న చిన్న మరమ్మత్తు పనులను వెంటనే చేయాలని ఆర్అండ్బి ఎస్ఈని ఆదేశించారు. అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ పంచాయతీ, మండల రెజ్యులేషన్ లేకుండా పనులు మంజూరు చేస్తున్నామన్నారు. సిఎఫ్ఎంఎస్, పిఎఫ్ఎంఎస్ బిల్లులు నిబంధనల ప్రకారం అప్లోడ్ చేస్తున్నామన్నారు. బిల్లుల విషయంలో ఏదైనా సందేహాలు ఉంటే విచారణ చేయించడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వచ్చే మే, జూన్ నెలలో తాగునీటి సమస్యలు ఎదుర్కోకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్, ఆర్డబ్ల్యూఎస్ కింద చేసిన పనులకు సంబంధించి ప్రభుత్వం నుంచి పెండింగ్ ఉన్న బిల్లుల వివరాలు అందజేయాలని, ఈ విషయమై ఎమ్మెల్యేలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయాలని అడుగుతామన్నారు. ఓ%డ%ఎం, సత్యసాయి, శ్రీరామ రెడ్డి, డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్ కు సంబంధించి జిల్లా పరిషత్ నిధులు ఇవ్వడం జరిగిందని, తిరిగి ఆ నిధులు జిల్లా పరిషత్ కి అందించేలా, తాగునీటికి నిధులు ఇచ్చేలా తీర్మానం చేయాలన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి, పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ మాట్లాడుతూ మడకశిర బ్రాంచ్ కెనాల్ కు నీరు వదలలేకపోయామని, నీరు వదిలితే భూగర్భ జలం పెరుగుతుందన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ ద్వారా నీరు వదిలితే ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాప్తాడు పరిధిలో జల్ జీవన్ మిషన్ కింద 13 గ్రామాలకు సంబంధించి రూ.2.90 కోట్ల పనులకు సంబంధించి టెండర్లు పిలవాల్సి ఉందని, వెంటనే టెండర్లు పిలవాలన్నారు. రామగిరి, కనగానపల్లి, సికె పల్లి మండలాల్లోని 122 గ్రామాలకు తాగునీటి సరఫరా చేసే పనుల కోసం పార్ట్ ఏ, బి కింద టెండర్లు పిలవాలని, రెండు నెలల కింద నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని టెండర్లు పిలవలేదన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు.



ఈ సందర్భంగా కదిరి ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ కదిరి నియోజకవర్గంలోని 6 మండలాలలో అర్హులైన 2,590 మంది రైతులకు సంబంధించి 3,600 ఎకరాల భూమికి పట్టాల కోసం రైతులు దరఖాస్తు చేయడం జరిగిందన్నారు. ఆర్డీవో, జెసి వద్ద పెండింగ్ ఉన్నాయని, ఎన్నికల కోడ్ వస్తే ఇవ్వడానికి అవకాశం ఉండదని, అర్హులైన రైతులకు భూమిపై హక్కు కల్పించాలన్నారు.

**జడ్పీ సర్వసభ్య సమావేశంలో**

**జడ్పిటిసి, ఎంపీపీలు లేవనెత్తిన పలు సమస్యలు ..**

అగళి జెడ్పిటిసి మాట్లాడుతూ 90 రోజుల్లో జిల్లా పరిషత్ సమావేశం నిర్వహించాల్సి ఉన్న 130 రోజులకు నిర్వహించారని, తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదన్నారు. తమ నిధులు ఎక్కడికి పోయాయి, ప్రజలు అడిగితే ఏమని చెప్పాలి అంటూ అడిగారు. లేపాక్షి జెడ్పిటిసి మాట్లాడుతూ పోరంబోకు భూముల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం లేదని సభ దృష్టికి తెచ్చారు. గుమ్మగట్ట జడ్పిటిసి మాట్లాడుతూ గుమ్మగట్టలో లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇప్పించి 20 ఇళ్లు పూర్తి చేయడం జరిగిందని, బిల్లులు ఇవ్వడం లేదన్నారు. .

నార్పల జడ్పిటిసి మరియు జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ నాగరత్నమ్మ మాట్లాడుతూ ప్రతి పంచాయతీలోనూ ప్రజలు నీటి సమస్యతో బాధపడుతున్నారని, నార్పల ఎస్సీ కాలనీకి నీటి సరఫరా చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. కేశేపల్లి – నార్పల రహదారిలో చిన్న గుంతను పూడ్చకపోవడంతో ప్రమాదం జరిగి చిన్నారులు చనిపోయారని, అనంతరం మరమ్మతు పనులు చేపట్టడం జరిగిందని, అలా జరగకుండా ముందుగానే రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టాలన్నారు. అనంతపురం – నార్పల రూట్ లో రేకులకుంట దగ్గర పల్లె వెలుగు బస్సులు ఆపడం లేదన్నారు. బత్తలపల్లి, గాండ్లపెంట, ఎన్పి కుంట మండలాల్లో ఆడపిల్లలకు హాస్టల్ వసతి కల్పించాలన్నారు. బ్రహ్మసముద్రం జడ్పిటిసి మాట్లాడుతూ పట్టణంలో పలుచోట్ల పోల్స్ ఏర్పాటు చేయాలన్నారు. సెట్టూరు జడ్పిటిసి మాట్లాడుతూ ములకలేడు సబ్ స్టేషన్లో ఆపరేటర్ పోస్టులను అమ్ముకోవడం జరిగిందని, అర్హులైన వారికి అవకాశం ఇవ్వాలన్నారు. కంబదూరు జెడ్పిటిసి మాట్లాడుతూ రూర్బన్ పథకం కింద రహదారులు వేయాలన్నారు. కుందుర్పి జడ్పిటిసి మాట్లాడుతూ కళ్యాణదుర్గం – కుందుర్పి రహదారిలో నాలుగు సబ్ స్టేషన్లు ఉన్నాయని, పలుచోట్ల వైర్లు తెగి కిందకి పడుతున్నాయని, కరెంటు ఉండడం లేదన్నారు. కనగానపల్లి ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో కరెంటు ఏఈ నియమించాలన్నారు. ఇలా పలు అంశాలను జడ్పిటిసిలు, ఎంపీపీలు సర్వసభ్య సమావేశం దృష్టికి తీసుకొని వచ్చి సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాల సిపిఓలు అశోక్ కుమార్ రెడ్డి, విజయ్ కుమార్, మెప్మా పీడీలు వేణుగోపాల్ రెడ్డి, నరసయ్య, పంచాయతీరాజ్ ఎస్ఈ భాగ్యరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇహషాన్ బాషా, హౌసింగ్, ఐసిడిఎస్ పీడీలు, వ్యవసాయ శాఖ జెడిలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ జనార్ధన వెంకటేశ్వరస్వామి ఆలయం

# నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం

**-సమన్వయంతో ఆలయ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయండి**
**-ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని వజ్రకరూర్ మండల కేంద్రం శ్రీ జనార్ధన వెంకటేశ్వర స్వామి ఆలయానికి నూతనంగా ఏర్పాటైన ధర్మకర్తల మండలి సభ్యులు సమన్వయంతో ఆలయ అభివృద్ధే లక్ష్యంగా తమ వంతు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు. బుధవారం వజ్రకరూరు లోని శ్రీ జనార్ధన వెంకటేశ్వర స్వామి ఆలయంలో నూతన ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత వై విశ్వేశ్వర్ రెడ్డి కి ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. ఇందులో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గా వెంకటేశ్వర్ రెడ్డి, మండలి సభ్యులుగా కురాకుల సరోజమ్మ, చింతలాంపల్లి శ్రీరాములు, రాజోల ఓబుళపతి, రమావత్ దేవమ్మ, మంగళ లక్ష్మీదేవి, కురుబ కళావతి, ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఆలయ అర్చకులు నరసింహమూర్తి చేత దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ రాణి, సమూహ ఆలయ కార్యనిర్వాహణాధికారి అంగదాల కృష్ణయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. పలువురు పార్టీ శ్రేణులు మండల సభ్యులను పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి



మాట్లాడుతూ శ్రీ జనార్ధన వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా, అతి పురాతన దేవాలయంగా పేరుందినట్లు గుర్తు చేశారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ధర్మకర్తల మండలి ఆలయ మనుగడను మరింతగా పెంపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుశీల రాణి, వజ్రకరూర్ సర్పంచ్ మోనాలిసా, మండల సర్పంచులు సోమశేఖర్ రెడ్డి, జగదీష్, కమలమ్మ, నాయకులు డిష్ సురేష్, రవి కాంత్ రెడ్డి, అచ్చానాల మధుసూదన్, బలరాముడు, ప్యాపిలి కృష్ణ, చంద్ర నాయక్, మున్నా, ఖాజా పీరా తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా బట్టీలపై దాడులు..

**యాడికి, మేజర్ న్యూస్ :** నాటు సారా బట్టీలపై బుధవారం సీఐ నాగార్జున రెడ్డి పోలీస్ సిబ్బంది దాడులు నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని చందన లక్ష్మం పల్లి గ్రామాల కొండల్లో సారాబట్టీలు నిర్వహించడంతో తాడిపత్రి డిఎస్పి గంగయ్య ఆదేశాల మేరకు దాడులు నిర్వహించారు. ఇందులో కరిటికొండ సాంబశివుడు అనే వ్యక్తి సారా బట్టలు నిర్వహించడం జరిగిందని 1000 లీటర్లు ధ్వంసం చేసినట్లు సిఐ తెలిపారు. అనంతరం అతని వద్ద నుంచి మరో 20 లీటర్ల సారాన్ని స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి కోర్టు హాజరు పరిచినట్లు సీఏ నాగార్జున రెడ్డి తెలిపారు.



## నూతన సీఐకు సన్మానం



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సీఐ నాగార్జున రెడ్డికి బుధవారం టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. టిడిపిలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన అనిత ఈశ్వరమ్మ అరుణ మహిళలు బుధవారం సిఐ శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రుద్రమ నాయుడు పాల్గొన్నారు.

# కుందుర్పిలో ఉచిత కంటి వైద్య శిబిరం






**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో ఋషి డిగ్రీ కళాశాల ఆవరణలో ఎస్విజి బోర్వేల్స్, శ్రీ కుసుమగిరి వికలాంగుల మండల సమాఖ్య సంయుక్తగా బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. అఖిల భారతీయ దివ్యాంగుల సేవాసంస్థ సక్షమ్ సహకారంతో కడప పుష్పగిరి కంటి ఆసుపత్రి సౌజన్యంతో జరిగిన ఉచితకంటి వైద్య శిబిరని మండల పరిషత్ అధికారి లక్ష్మీనరసింహ, ల్యాండ్ సర్వే డిప్యూటీ తహసీల్దార్ కులాయప్ప, మండల విద్యా శాఖ అధికారి తిప్పేస్వామిలు ప్రారంభించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో అనేక మంచి కార్యక్రమాలు నిర్వహించటంతో నిర్వాకులను అభినందించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి 65మంది స్క్రీనింగ్ హాజరయ్యారు. వారిలో 25మందిని ఆపరేషన్లు పంపినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ భాషా సక్షమ్ ప్రతినిధులు అనుమేష్, ఆనంద్ ఎస్విజి బోర్ వెల్స్ అధినేత లక్ష్మణ్ మూర్తి, పుంగనూరు గరుడ న్యూస్ సీఈఓ గురుప్రసాద్, నరేంద్రనాయుడు, కుసుమగిరి వికలాంగుల మండల అధ్యక్షుడు సజ్జల వెంకటేష్, దివ్యాంగులసంఘం నాయకులు మద్రిస్వామి, శ్రీనివాసులు, లక్ష్మి, హరిప్రసాద్, నాగేంద్ర, దేవరాజ్, వీరన్న, గురుప్రసాద్ పాల్గొన్నారు.

## కంది, జొన్న ధాన్యం ప్రభుత్వం ద్వారా కొనుగోలు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** 2023సంవత్సరములో ఖరీఫ్ నందు కంది మరియు జొన్న పంటలను సాగుచేసిన రైతులు తమ ధాన్యమును అమ్ముకోవడానికి ప్రభుత్వం వారు కొనుగోలు ప్రారంభించడం జరిగినది. గుంతకల్లు మండలము నందు కంది మరియు జొన్న ధాన్యమును అమ్ముకొనే రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రములు ద్వారా రిజిష్టర్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి కే స్వాతి తెలియచేశారు. రైతులు కందులు అమ్మే సమయమునకు మార్కెట్ లో ధర ఎంత ఉంటే ఆ ధర కు ప్రభుత్వం వారు కొనుగోలు చేయడము జరుతుందని, అలాగే జొన్న పంటలో మాల్దండి రకమును రూ.3225లతో, హైబ్రిడ్ రకమును రూ.3180లతో ప్రభుత్వం వారు కొనుగోలు చేయడము జరుగుతుందని, రైతులందరూ ఈ యొక్క అవకాశమును సద్విని యోగం చేసుకోవాలని తెలియచేశారు.
కొనసాగిన నిరవధిక సమ్మె

## నరసాపురంలో ముగిసిన మారెమ్మ ఊరు దేవర

**-పాల్గొన్న టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండలం నరసాపురం గ్రామంలో శ్రీ మారెమ్మ దేవత ఊరుదేవర కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, కన్నులపండువగా నిర్వహించడం జరిగింది. ప్రతి ఇంటి నుండి మహిళల చేత కుంభాన్ని ఎత్తించి, మహిళలందరూ కుంభమేళతో ఒక సమూహంగా వెళ్లి అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో మొక్కబడులు తీర్చుకొని, నైవేద్యం పెట్టి పూజలు నిర్వహించడం. ఈ ఊరు దేవర మహెూత్సవానికి ఉరవకొండ టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మరియు మండల తెలుగుదేశం నాయకులు హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వార్డు వాలంటీర్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి

**- ఎంపీడీఓ లక్ష్మీనరసింహ**



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మహంతపురం, ఎనుములదొడ్డి-1 సచివాలయలలో ఒక్కొక్క వార్డు వాలంటీర్ పోస్టులకు ధారఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ లక్ష్మినరసింహ తెలిపారు. రెండిటిలోను బిసి జనరల్ ఆభ్యరులు నేటి నుండి ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 27న ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అంగన్వాడిల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- సిపిఐ శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి ఆదుకోవాలని సిపిఐ శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు అంగన్వాడి కార్యకర్తలు చేస్తున్న సమ్మెలో పాల్గొని సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను 37 రోజులు గడిచిన పరిష్కరించకపోవడం దారుణమని తెలిపారు. . ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను మాత్రమే అమలు చేయమని అంగన్వాడీ కార్యకర్తలు అడగడం సమంజసమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ చేనేత కార్మిక సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి వెంకటనారాయణ, సిపిఎం నాయకులు ఎస్హెచ్ భాష, పెద్దన్న, సిఐటియు మండల అధ్యక్షుడు ఎల్ ఆదినారాయణ, అధిక సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 18, 19 (గురువారం శుక్రవారం)వ తేదీల్లో రెండు రోజులపాటు గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి 2024-25 సంవత్సరం సంబంధించిన ప్రణాళికలు తయారు చేయడం కోసం రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఇంజనీర్లు లకు గ్రామ పంచాయితీలఅభివృద్ధి ప్రణాళిక కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీడీవో తెలిపారు. కావున మండల స్థాయి అధికారులు, ఎంపీపీ, వైస్ ఎంపీపీ లు, జడ్పిటిసి, సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, ఇంజనీర్లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు తప్పక హాజరుకావాలని ఎంపిడిఓ రామచంద్ర తెలిపారు.

# డాక్టర్ ఆరేపల్లి శ్రీదేవి సేవలు అభినందనీయం

## - మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ మెడికల్ కళాశాల అనంతపురం సామాజిక వైద్యశాస్త్ర ప్రధాన విభాగాధిపతి , వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఆరేపల్లి శ్రీదేవి అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ గా పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలకు ప్రమోషన్ పొంది వెళుతుండడంతో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు ఆధ్వర్యంలో అభినం దన సత్కార సభ ఎన్ ఎం సీ కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్యరావు మాట్లాడుతూ డాక్టర్ ఆరేపల్లి శ్రీదేవి గారి సేవలు, అనంత వైద్య కళాశాలకు వైస్ ప్రిన్సిపాల్ గా, ఏడు నెలలపాటు ప్రిన్సిపాల్ గా చాలా సమర్థవంతంగా తన బాధ్యతలను త్రికరణ శుద్ధితో నిర్వర్తించారని, అందరితో కలిసిపోయి సమిష్టి కృషితో తను ఈ కళాశాల ను అభివృద్ధి పరచడంలో తన ముద్ర వేసుకున్నారు అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు, వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ షారోన్ సోనియా, డాక్టర్ శ్యాం ప్రసాద్, వైద్య కళాశాల ప్రొఫెసర్ లు, ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆర్.ఎం. ఓ లు, ఇతర డాక్టర్లు ఘనంగా సత్కరించారు. సత్కారం స్వీకరించిన ఆచార్య డాక్టర్ ఆరేపల్లి శ్రీదేవి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఈ కళాశాలలో ఎన్నో మంచి మధుర జ్ఞాపకాలను ఇచ్చారని, పులివెందుల వైద్య కళాశాలను ప్రగతి ప్రధాన నడిపించడానికి అనంత వైద్య కళాశాలలో పనిచేసిన అనుభవం, ఇక్కడి డాక్టర్ల అద్భుతమైన పనితీరు, వైద్య విద్యార్థుల ప్రేమ అనంతమైనదని అది ఎంతగానో భవిష్యత్తులో ఉపయోగపడుతుందని సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ శంషాద్ బేగం, డాక్టర్ సంధ్య, డాక్టర్ సుచిత్ర శౌరి, డాక్టర్ సరళ, డాక్టర్ దుర్గ, డాక్టర్ శంకర్, డాక్టర్ తెలుగు మధుసూదన్, డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్, డాక్టర్ నీహారిక, డాక్టర్ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ సుమన గోపీచంద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణదేవరాయలకు ఘన నివాళి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : శ్రీకృష్ణదేవరాయల 554 వ సంవత్సర జయంతి అనంతపురం జిల్లా కాపు సంక్షేమ సేన కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ చిత్రపటానికి కాపు సంక్షేమ సేన నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో పాలన ప్రజల మెచ్చే విధంగా ఉండేదని , రాయలసీమలో రతనాలసీమగా మార్చిన ఘనత దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సేన రాష్ట్ర నాయకులు పేరూరు శ్రీనివాసులు, ఉమ్మడి అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ గ్రంథి దివాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట ప్రకాష్, అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఇన్చార్జ్ పున్నం రమేష్, కార్యదర్శి జక్కిరెడ్డి రామ్మోహన్ మరియు కాపు సంక్షేమ సేన మహిళా నాయకురాలు పేరూరు మహాలక్ష్మి, జే. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# నిధులు ఎక్కడికి పోయాయి..?

## - అగలి జడ్పిటిసి ఉమేష్ ఆగ్రహం...



అగళి మేజర్ న్యూస్: తమ మండలానికి రావలసిన నిధులు ఎక్కడికి పోయాయని అగలి జడ్పిటిసి ఉమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ గిరిజమ్మ అధ్యక్షతన బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తో పాటు ఉమ్మడి జిల్లాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా టిడిపికి చెందిన అగలి జడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ... జెడ్ పి టి సి లకు రావలసిన నిధులు ఎప్పుడు సకాలంలో రావడం లేదన్నారు. అసలు తమ నిధులు ఎక్కడికి వెళ్లాయో కూడా తెలియడం లేదన్నారు. నిధులు కేటాయించకపోతే అభివృద్ధి పనులు ఎలా చేయాలని ఆయన ప్రశ్నించారు. నిధుల అంశంపై ఆయన ఆవేశంతో ప్రసంగించారు. ఎండి యు ఆపరేటర్ల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నారని మినీ ట్రక్కు ఇంటి వద్దకు వచ్చిన రోజు లబ్ధిదారులు ఇళ్ల వద్ద లేకపోతే ఇక ప్రతిరోజు రేషన్ బండిని ఎక్కడ ఉందని వెతుక్కుంటూ పోవాల్సి ఉంటుందని వారం రోజులుగా తిరగాల్సి వస్తుందని అయినా రేషన్ సరుకులు అందడం లేదన్నారు. అగళి మండలంలో ఉన్న విద్యుత్ ఏ యి అనారోగ్యంతో మరణించి 3 నెలలు కావస్తున్న ఇప్పటివరకు అగలి మండలానికి విద్యుత్ ఏఈని నియమించలేదని దీంతో రైతులు నూతన విద్యుత్ సర్వీసు కొరకు ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు విద్యుత్ లైన్ల కొరకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. మిత్ర వాటర్ ప్లాంట్ ద్వారా శుద్ధ జల నీటిని సక్రమంగా పంపిణీ చేయడం లేదని అగళి లో మదర్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి ఆరు నెలలు కావస్తున్న ఇప్పటివరకు ఒక్క లీటర్ నీటిని కూడా ఫిల్టర్ చేయలేదని నిరుపయోగంగా మదర్ ప్లాంట్ నిలిచిందన్నారు. అగళి మండలంలో ఆధార్ కేంద్రాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జెడ్పీటీ సి ఉమేష్ ప్రభుత్వంపై పాలకులపై విరుచుకుపడ్డారు. ప్రభుత్వం ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేశారు కానీ ప్రభుత్వ ఇండ్లకు నిధులు మంజూరు కాకపోవడంతో నియోజకవర్గంలో ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా నిర్మాణం చేయలేదన్నారు. దీనికి తోడు ప్రజలు సొంతంగా ఇల్లు నిర్మించుకోవాలంటే ఇసుక సమస్య అధికంగా ఉందని, ట్రాక్టర్లో ఇసుకను తోలుకోవడానికి ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వడం లేదన్నారు

# దేశం గర్వించేలా విజయవాడ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం

## - నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం కార్పొరేషన్ , మేజర్ న్యూస్ :** దేశం గర్వించేలా విజయవాడ నగర నడిబొడ్డున డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేస్తున్నారన్నారని నగర మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు. విజయవాడలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం, 125 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం సందర్భంగా నిర్వహించనున్న సామాజిక సమతా సంకల్పం సభకు సంఘీభావంగా మేయర్ మహ మ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయ భాస్కర్ రెడ్డి,నగర కమిషనర్ మేఘ స్వరూప్ లతో కలిసి నగరంలోని జెడ్పి కార్యాలయం ఎదుట ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం రావాలని ఏదైతే ఆకాంక్షించారో దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఎస్సి,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా గుర్తింపు ఇస్తూ ఆ కలలను సాకారం చేస్తున్నారన్నారు.. దేశానికే ఆదర్శంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సామాజిక విప్లవం నిలుస్తోందని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. .జనరల్ స్థానాలలో కూడా సామాజిక న్యాయం కింద బడుగు బలహీన వర్గాలకు అందించారని కొనియాడారు. ముస్లిం మైనారిటీలకు గుర్తింపు ఇస్తున్న ఘనత వైసీపీ ప్రభుత్వం లో మాత్రమే సాధ్యమవుతోందన్నారు,సంక్షేమ పథకాలు ప్రజలలోకి వారి ఖాతాలలో నేరుగా రూ.3 లక్షల కోట్లు పైగా వేసి ఆయా కుటుంబాలకు ఆర్థిక లబ్ది చేకూర్చి అండగా నిలిచారని కొనియాడారు. అంతపురం నగరంలో సైతం 50 కార్పోరేటర్ స్థానాలు ఉంటే అందులో 34 మందికి కార్పొరేటర్లుగా ,5 అప్షన్ మెంబర్లు స్థానాలకు 3 కో అప్షన్ మెంబర్లను బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అందించారని అందులో 9మైనార్టీలకు కేటాయించి ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. అంతేకాకుండా నగర మేయర్ గా, మార్కెట్ యార్డ్ చైర్మన్ గా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, జిల్లా వక్ బోర్డు అధ్యక్షులుగా, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా అనంతపురం నగరానికి చెందిన ముస్లిం మైనార్టీలకు అవకాశం కల్పించిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో మాత్రమే సాధ్యమైందన్నారు. విజయవాడలో 19న జరగనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం, 125 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంకు నగరం నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ రమణారెడ్డి,కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్, కమల్ భూషణ్, శ్రీనివాసులు,బాలాంజినేయులు,సాకే చంద్రలేఖ,వైసీపీ నేత రాధాకృష్ణ, గంగాధర్,దాదు,ఈఈ సూర్యనారాయణ,డి ఈ లు సుబాష్,రవీంద్ర రెడ్డి,ద్రాక్షాయణి,ఎఇ లు బాబావలి ,ఉమామహేశ్వరి, విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు భరోసానిచ్చేందుకే 'జయహో బీసీ' : మాజీ మంత్రి పల్లె

**- మండలంలో భారీ బైక్ ర్యాలీ**

**- ర్యాలీలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు అంబికా లక్ష్మీనారాయణ**



అమడగూరు, మేజర్ న్యూస్ : వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీలకు రక్షణ కరువైం దని, వారికి రక్షణ కల్పించే దిశగా భరోసా ఇచ్చేందుకు టీడీపీ జయహో బీసీ కార్య క్రమం నిర్వహిస్తోందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నా రు. అమడగూరు మండలంలో బీసీల భరోసా కార్యక్రమంలో భాగంగా బుధవారం తెలుగుదేశం నాయ కులు, కార్యకర్తలు బైక్ ర్యాలీని నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బి.కే. పార్థ సారథి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, బీసీ నాయ కులు రంగయ్య, వడ్డే వెంకట్, స్వామి కోటి ఆదినారాయణ, జన సేన నాయకులు పత్తి చంద్రశేఖర్, అబ్దుల్ ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్య కర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమడ గూరు మండలంలోని శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి గుడిదగ్గర నుండి బయలుదేరి కస్సంద్ర, మహమ్మ దాబాద్, జెకే.పల్లి, కొట్టువారిపల్లి, తుమ్మల, పూలకుం టపల్లి, గుండువారి పల్లి, చీకిరేవులపల్లి, చినగానిపల్లి మొత్తం 10 పంచాయతీలలో బైక్ ర్యాలీ సాగింది. అనంతరం అమడగూ రులోని బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన సభలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రసంగించారు.ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ టిడిపి తోనే బిసిల అభివృద్ధి సాధ్యమని అందులో భాగంగా 'భవిష్యత్తుకు గ్యారెంటీ'లో బీసీల రక్షణ చట్టం తెచ్చేం దుకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన ఘనత టీడీపీదేనని, 34శాతం ఉన్న రిజరేషన్లను 24శాతానికి తగ్గించి జగన్‌రెడ్డి బీసీలకు తీరని అన్యాయం చేశారన్నారు. బీసీలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం మినహా ఒక్క రూపాయి నిధులు కూడా వెచ్చించలే దన్నారు. తెలుగుదేశం పార్టీని బీసీలను వేరు చేసి చూడలేమని బీసీలు అంటే తెలుగు దేశం పార్టీ, తెలుగు దేశం పార్టీ అంటే బీసీ లు అని అన్నారు. నియోజవర్గంలో కీలక పదవులన్నీ ఎక్కువ శాతం బీసీలకు కేటా యించి బీసీలపై తన కున్న ప్రేమని చాటుకు న్నానన్నారు. అంతే కాకుండా నియోజక వర్గంలో ఎస్సీ,ఎస్టీ మైనార్టీ వర్గాలకు తాను చేసిన మేలు మరెవరు చేయలేదని అన్నారు. అనంతరం నాయకులు మాట్లాడు తూ ఈ ప్రభుత్వంలో బీసీ ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం లేకుండా పోయిందన్నారు. బిసిలంతా ఏకతాటిపై కి వచ్చి టిడిపిని గెలి పించాలని పిలుపు నిచ్చారు. జనసేన నాయకులు మాట్లాడు తూ 2024 లో తెలు గుదేశం పార్టీ జనసేన కూటమి తప్పక విజయం సాధిస్తుందని ఆ విధంగా ప్రతి ఒక్క బీసీ నాయకుడు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని తెలుగు దేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి అయోధ్య రామయ్య అక్షింతలు..

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** శ్రీ అయోధ్య రామ మందిరం శ్రీరాములు వారికి పూజలు చేసిన అక్షింతలను దేశంలో ఉన్న అందరు భక్తు లకు, ప్రజలకి ప్రతి ఇంటికి ఇవ్వాలని అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారు దేశంలో ప్రతి ఊరికి పంపడం జరిగింది.అందులో భాగంగా భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వజ్ర భాస్కర్ రెడ్డి సహకారంతో ఈ రోజు భారతీయ జన తా పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా సమాచార చట్ట హక్కు (ఆర్టిఐ)జిల్లా కన్వీనర్ దోరణాల జయరా ములు, నంబుల పూలకుంట మండల పరిధిలోని దిగువ గూటిబైలు, ముక్కం వాండ్లపల్లి, ఒంటిండ్లు, అరవాండ్లపల్లి, గంగెద్దులవారిపల్లి, గంగెద్దు లవారిపల్లి తాండా, మేకల చెరువు అంబేద్కర్ నగర్, ఉల్లింజల వారిపల్లి,గౌడుచెరువువాండ్లపల్లి, సిద్దావాండ్లపల్లి గ్రామాలకు స్వయంగా వెళ్లి గ్రామాలలో ప్రతి ఇంటికి అయోధ్య నుంచి వచ్చిన అక్షిం తలను శ్రీరాముడి, కర పత్రాలను పంపిణీ చేసారు. ఈ నెల 22 వ తేదీ బాల రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం, శ్రీరాముడి ఆల య ప్రారంభం జరుగు తుందని, తమ తమ భక్తిని చాటుకొని ఆ రోజు గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొనే విదంగా రామ భజనలు చేయాలని వివరించటం జరిగింది. కార్యక్రమంలో శ్రీరామ భక్తుడు శ్రీరామచంద్ర నాయక్ పాల్గొన్నారు



## నూర్‌భాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ఫాతిమా



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా నూర్ భాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలిగా ఫాతిమా (రిటైర్డ్ డిఎస్పి సతీమణి) ఎన్నుకున్నారు. బుధవారం నూర్ భాషా దూదేకుల సంక్షేమ సంఘం సత్య సాయి జిల్లా అధ్యక్షులు దాదాకలందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఫాతిమా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు టి నబీ రసూల్, గౌరవాధ్యక్షులు అభినయ్, మస్తాన్ వలీ, నిజాం, రహీం, దాదాకలందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లిపీరా, స్టార్ కులయప్ప, షఫీ తదితరులు ఫాతిమాకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ దూదేకులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి, సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

## 3 రోజులుగా మంచినీరు వృధా..

### - పట్టించుకోని అధికారులు



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆలూడి గ్రామం ఇందిరమ్మ కాలనీలో తాగునీటి పైప్ లైన్ కు అమర్చిన గేట్ వాల్ ను మందుబాబులు పగలగొట్టడంతో మూడు రోజులుగా మంచినీరు వృధా అవుతుందని గ్రామస్తుడు బలిజ ఉమేష్ తెలిపాడు గ్రామంలో తాగునీటి కోసం మూడు బోర్లు ఉన్నాయిని ఇందులో ఒక బోరు నీరు గేటు వాల్ ను ధ్వంసం చేయడంతో మూడు రోజులుగా నీరు రోడ్డుపై పారుతున్న పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తాగునీటి పైప్ లైన్ కు బిగించిన గేట్ వాల్ ను మరమ్మత్తు చేసి నీరు వృధా కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జేఎన్టీయూ ఆప్కాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఉపకులపతి..

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జేఎన్టీయూ నూతన పరిపాలన భవనంలో ఆప్కాస్ ఉద్యోగుల అసోసియేషన్ కార్యాలయాన్ని యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జింక రంగ జనార్ధన బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కార్యక్రమంలో వైస్-ఛాన్సలర్ మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధిలో ఆప్కోస్ ఉద్యోగుల పాత్ర చాల కీలకమన్నారు. ఉద్యోగులు అందరూ ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందించుకుని స్నేహ పూర్వక వాతావరణతో పనిచేయాలన్నారు. ఈ కొత్త కార్యాలయంలో మీరు ప్రారంభించే పనులు విజయవంతం కావాలి అని ఆకాక్షించారు. ఉద్యోగులు అందరికి శుభాకాంక్షలు, యూనివర్సిటీ అభివృద్ధి కోసం సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఉప-కులపతి ప్రొఫెసర్ జింక రంగ జనార్ధనకి అసోసియేషన్ సభ్యులు, ఉద్యోగులు అందరూ కలసి శాలువా కప్పి పుష్పగుచం ఇచ్చి సన్మానించారు. అనంతరం ఉద్యోగులతో కలసి నూతన పరిపాలన భవనం ముందు గ్రూప్ ఫోటోలు తీసుకొన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉంద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూఏ ఆప్కాస్ ఉద్యోగుల అసోసియేషన్ ప్రెసిడెంట్ ఓబుగారి శిరిష్ రెడ్డి, సెక్రెటరీ డి. వెంకట రాముడు, ట్రెజరర్ డి. రహమతుల్లా, వైస్-ప్రెసిడెంట్ యం. క్రిస్టియ్యా, జాయింట్-సెక్రెటరీ ఏ. సాయినాథ్, కన్వీణర్ జి. దివాకర్, మరియు ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ యం. వెంకట రాముడు, మదూసుధన రెడ్డి, పవన్ కుమార్, రవి శంకర్, శశికళ, లక్ష్మీ దేవి, సంజీవ రెడ్డి, రేష్మ భాను, నగభాస్కర రావు, ప్రభాకర్ నాయక్, కృష్ణ ప్రసాద్, మహమ్మద్ రఫీ, బాలక్రిష్ణ, హరికృష్ణ మరియు ఉద్యోగస్తులు జగన్మోహన్ రెడ్డి, హర్షవర్ధన్, వీరేశ్ కుమార్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, రాఘవేంద్ర, రవిశంకర్ రెడ్డి, జక్క కళ్యాణ్, అనిత, మమత, పద్మావతి, ప్రతాప్ కోటి రాగునాథ్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



# కదిరి ప్రజలు విజ్ఞులు.. ఇతరుల పెత్తనం సహించరు

- పరాయి వారి ఆలోచన మనకవసరమా?
- ఎన్నికల సమీపిస్తున్న కొద్ది డబ్బు సంచులతో వస్తారు
- నాయకత్వాన్ని చూసి ఓటు వేయండి
- కదిరి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్



**కదిరి, మేజర్‌న్యూస్ :** కదిరి నియోజకవర్గ ప్రజలు విజ్ఞులని.. ఇతరుల పెత్తనం సహించరని, పరాయ వారి ఆలోచన మనకవసరమా.. అని కదిరి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం వారి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ స్థానిక నాయకత్వం మీదలేక పక్క జిల్లాలు, నియోజకవర్గాల నుంచి గుత్తాధిపత్యం చెలాయించాలని చూస్తున్నారని తెలిపారు. కదిరి నియోజకవర్గ రూపు రేఖలు గమనిస్తుంటే స్థానిక నాయకత్వం మీద నమ్మకం లేకపోతున్నదని, తాను వచ్చిన తర్వాత ముగింపు పలికానని, వైకాపా, కాంగ్రెస్‌లో ఇదే పరిస్థితి కొనసాగుతోందన్నారు. ఎందుకు ఈ రకమైన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయో వైకాపా శ్రేణులు, నియోజకవర్గ ప్రజలు ఆలోచన చేసుకోవాలన్నారు. మీపై ఏమాత్రం ప్రమేయం లేని వారిని రుద్దాలని చూస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు ఉన్నాయని, ఎవరినీ బలవంతంగా చేర్చుకోలేదన్నారు. ఈ విషయం స్పష్టంగా నాయకులు, ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులలో మరోసారి రాచరిక పోకడలకు అనుగుణంగా హిందూపురంలో 5 రోజులు, మళ్లి కదిరికి పంపుతున్నారని ఆరోపించారు. అతి విశ్వాసం, కులం, మతాన్ని, అహంకారంతో ఉన్నారని, ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది డబ్బు విచ్చిల విడిగా సంచులతో వస్తారని, కదిరి నియోజకవర్గంలో పెత్తనాల చెలాయించే ఆలోచనలో ఉన్నారని తెలిపారు. వచ్చే రోజులలో నాయకుల ఇళ్లకు వస్తారు.. మన పార్టీ అంటారు.. బంధుత్వాలను కలుపుతారు.. మీ ఏమి పదవి కావాలో చెప్పు అంటారు ఇలా మభ్య పెట్టే కార్యక్రమాలు చేస్తారని తస్మాస్ జాగ్రత్త అంటూ ప్రజలకు సూచించారు. గత ఎన్నికల సమయంలో మా సామాజికవర్గం అంటూ జగన్మోహన్‌రెడ్డిని అందలం ఎక్కించారని, కానీ జగన్ మాత్రం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సజ్జల రామక్రిష్ణారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డిలు మాత్రమే లబ్ది పొందారన్నారు. రానున్న ఎన్నికలలో మళ్లీ వల వేసే ప్రయత్నం చేస్తున్నారని వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆలోచనచేసుకోవాలన్నారు. మళ్లీ వారు డబ్బు సంచులతో వస్తారని, ఆ డబ్బును తీసుకోండని, అది మన డబ్బేనని, అన్ని ప్రాంతాల నుంచి దోచుకొన్న డబ్బేనని,వైసీపీ నాయకులు, కార్యకర్తలు రక్తం చిందించి, చెమటోడ్చి చిందించినటువంటి విజయాన్ని ఆసరాగా చేసుకొని అధికారం సంపాదించి అడ్డగోలుగా, అడ్డమైన వ్యాపారాలు చేసి దోచుకొన్న డబ్బేనని తీసుకోండన్నారు.ఒక సహేతుమైన ఆలోచనలతో ముందుకెళ్దామని, వారిని కూడా కలిసి రావాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. కదిరి మనకు భవిష్యత్తు ఇచ్చిన ప్రాంతం అని, మనం బాగుండాలంటే మన నాయకత్వంను పెంపొందించుకోవాలని, స్థానికంగా మనం బాగుండాలని, మన ఆలోచనలకు అనుగుణంగా స్థానిక నాయకత్వాన్ని బలపరుచుకోవాలని తెలియజేస్తున్నామన్నారు.

### తెదేపాలోకి చేరిక..

గాండ్లపెంట మండలంలోని కటారుపల్లి క్రాస్‌లోని వైసీపీకి చెందిన 10కుటుంబాల వారు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారికి కందికుంట వెంకటప్రసాద్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో ఈశ్వరమ్మ, నాగరాజు, రమణయ్య, నరసింహులు, వెంగముని, గంగోజమ్మ, వేమయ్య ఉన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

### - మాల్యవంతం మంజుల కడప జోన్ చైర్మన్



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ఆర్టీసీ కడప జోన్ చైర్మన్ మాల్యవంతం మంజుల పేర్కొన్నారు. బుధవారం ఆమె ఆర్టీసీ డిపోను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈనెల 19న విజయవాడలో స్మృతి వనంలో 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభిస్తారు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంత పెద్ద విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల సామాజిక న్యాయంపై ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ విగ్రహం ఆవిష్కరణకి డిపో ఉద్యోగులు హాజరుకావాలని ఆమె కోరారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించడం జరిగిందని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు ఈ విగ్రహ ఆవిష్కరణ కి తప్పకుండా హాజరు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఏ పెద్దన్న, ఆర్టీసీ సెక్షన్ అధికారి ఉమాదేవి, ఏపీ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధి బాబన్న, ముత్యాలు, నరసింహులు, రవణప్ప, ప్రసాద్, గ్యారేజీ సిబ్బంది, డిపో ప్రతినిధులు పాల్గొన్నారు.

## హెల్తీ గ్రామపంచాయతీ నేషనల్ వర్క్‌షాప్‌లో పాల్గొననున్న జడ్పిటిసి నీలం భాస్కర్..

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : తిరుపతిలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ఈనెల 18, 19 తేదీలలో నిర్వహించనున్న హెల్తీ గ్రామపంచాయతీ.. నేషనల్ వర్క్ షాప్ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ వర్క్ షాప్ కు అనంతపురం జిల్లా తరుపున బుక్కరాయసముద్రం మండలం జడ్పీటీసీ నీలం భాస్కర్ ఎంపిక చేశారు. ఈ నేషనల్ వర్క్ షాప్ కి పలు రాష్ట్రాల నుంచి జిల్లా అధికారులు మండల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారు.

## సావిత్రిబాపూలే విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణలో జిల్లా ప్రజా పరిషత్ సాధారణ నిధులతో నూతంగా నిర్మించనున్న సావిత్రిబా పూలే విగ్రహ నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమాన్ని ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా, విద్య ద్వారానే స్త్రీ సాధికారత సాధ్యమవుతుందని భావించిన వ్యక్తి సావిత్రిబా పూలే, జ్యోతిబా పూలే కలిసి ఎన్నో సంఘ సంస్కరణలు చేసి ఆదర్శంగా నిలిచారని, అలాంటి మహనీయురాలి విగ్రహాన్ని జడ్పీలో నెలకొల్పడం చాలా సంతోషకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్.పి వైస్ చైర్ పర్సన్ నాగరత్నమ్మ, జడ్.పి.టి.సి సభ్యులు నాగరాజు, మహేష్, బొమ్మన, హేమవతి, ప్రభావతి, నాగార్జున, గోవింద రెడ్డి, హనుమంతు, లలితా బాయి, ఇతర జడ్.పి.టి.సి సభ్యులు, జడ్పీ కార్యాలయ సిబ్బంది, ఇతర పుర ప్రముఖులు పాల్గొన్నారు. 26

## వాస్తవానికి ప్రతిరూపం "సూర్య"

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : వాస్తవానికి ప్రతిరూపం సూర్య దినపత్రిక అని వక్తలు కితాబు ఇచ్చారు పలువురు నేతలు, అధికారులు. మండలానికి సంబంధించి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో బుక్కరాయసముద్రం మాజీ జెడ్పిటిసి,టిడిపి సీనియర్ నాయకులు కట్టప్ప గారి రామలింగారెడ్డి ఆధ్వర్యంలో సింగనమల టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్యునికి న్యాయం చేయడంలో చేదోడు వాదోడుగా సూర్య దినపత్రిక ముందడుగు వేస్తుందని, సమస్యను పరిష్కరించడంలో సూర్య ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాండు, చెన్నమయ్య, నాగేంద్ర, కాటమయ్య, మధమంచి శ్రీధర్, తిప్పన్న, సుధాకర్ రెడ్డి,శ్రీనాథ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల తాసిల్దార్ రమాదేవి చేతుల మీదుగా క్యాలెండర్ తో పాటు, సూర్య డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యా పత్రిక ప్రజలకు అధికారులకు మధ్య సమస్యలు పరిష్కరించడంలో వారధిగా ఉండాలని ఆమె కొనియాడారు.





# మీరైనా గుంతలు పూడ్చండి

## - లేదా అనుమతిస్తే మేమే ఉచితంగా పూడ్చుతాం

### -ఆర్ అండ్ బి అధికారులకు మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల వినతి

**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ సరికొత్త పంథాకు శ్రీకారం చుట్టారు. ధర్మవరం పట్టణంలోని రోడ్లు ఎక్కడ చూసినా గుంతల మయంగా మారాయని వాటిని ప్రభుత్వ డిపార్ట్ మెంట్ ద్వారా మీరైనా పూడ్చండి... లేదా తానైనా సొంత ఖర్చులతో గుంతలు పూడుస్తామని, ఏ విషయం తెలియజేయాలంటూ ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ రోడ్లు భవనాల శాఖ డి. ఇ, ఇ. ఇ లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన తన లెటర్ ప్యాడ్ తో కూడిన లేఖను తమ పార్టీ నాయకుల ద్వారా పంపారు. అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఇంజనీరింగ్ అధికారులు నాయకులకు తెలియజేశారు.. .. ధర్మవరం పట్టణం మొత్తం గుంతల మయంగా మారిందని, పట్టణ ప్రజలు గుంతలతో కూడిన రోడ్లపై నరకయాతన అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిరోజు గుంతల కారణంగా ప్రజలు కింద పడిపోతూ గాయాల పాలవుతున్నారని తన దృష్టికి వచ్చినట్లు సూర్యనారాయణ చెప్పారు. రోడ్లు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులు అనుమతిస్తే తానే సొంత ఖర్చులతో గుంతలను పూడ్చివేస్తానని తెలిపారు. ఇది ధర్మవరం పట్టణంలో నివాసముంటున్న వేలాదిమంది ప్రజల సమస్యగా గుర్తించి రోడ్లు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులు త్వరితగతిన ఒక నిర్ణయం తీసుకొని గుంతల సమస్యకు పరిష్కారం కనుగొనాలని ఆయన



ఇంజనీర్లకు విజ్ఞప్తి చేశారు. ఇంజనీర్లను కలిసిన వారిలో మండల పార్టీ నాయకులు, పట్టణ పార్టీ నాయకులు డిష్ రాజు, అరవింద రెడ్డి, చిలకం సూర్యనారాయణ రెడ్డి, గిరి, దస్తగిరి, రాప్తాటిరాము, గోపాల్,గొట్లూర్ చంద్ర, నబిరసూల్,తదితరులు పాల్గొన్నారు. రోడ్డు భవనాల శాఖ అధికారులు ఈ రెండు, మూడు రోజుల్లో ఏ నిర్ణయం తీసుకొనేది తెలియజేస్తామని తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ల ఆవిష్కరణ

### -ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్





**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం తాలూకా క్యాలెండర్లను జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, ఆర్డీవో రమేష్ రెడ్డి చేతులమీదుగా క్యాలెండర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా మనము ప్రజలకు అన్ని రకాల సేవలు అందించినప్పుడే ప్రజల వద్ద మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఉద్యోగులు పారదర్శకతో సేవాభావంతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు సాయి ప్రకాష్, కార్యదర్శి ఓబులేసు, జిల్లా ఉపాధ్యక్షులు, తాలూకా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం దొడగట్ట రెడ్డిపల్లి, ఎం కొత్తపల్లి గ్రామ పంచాయతీలలో మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా లబ్ధి చేకూరాలని చేకూరడం కొరకు వికసిద్భారత్ సంకల్ప యాత్రను ఈ యొక్క గ్రామాల్లో బుధవారం నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ పథకాలు పిఎంజెఎవై, సివిల్ సప్లై డిఆర్డిఏ హౌసింగ్ డిపార్మెంట్ ఎమ్మెస్ అగ్రికల్చర్ డిపార్మెంట్ ఐసిడిఎస్ ఆర్డబ్ల్యూఎస్, ఎస్‌విఎంఐఆర్‌విఎ, పోస్టల్, బ్యాంకింగ్ పంచాయతీరాజ్ మొదలగు శాఖల అధికారుల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరి వివిధ పథకాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఆయా పంచాయతీల సర్పంచ్ అధ్యక్షత వహించగా రథం ఎమ్మార్వో అనంత ఆచారి, ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, మండల అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, రొద్దం మండల బిజెపి అధ్యక్షులు నీరగంటి వేణుగోపాల్ మరియు ఆయా పంచాయతీల బీజేపీ కార్యకర్తలు మూడు పంచాయతీలలో ఝుని గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# నేడు నీటి సరఫరా బంద్

### - మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని నీటి సరఫరాకు సంబంధించి తమ్మాపురం వాటర్ వర్క్స్ నందు మనీ ఫోల్డ్ పైప్ లైన్ లీకేజీ కావడంతో భారీగా నీరు వృధా అవుతోందని, అందుకే గురువారం ఉదయం 7 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు నీటి సరఫరా నిలిపివేయబడునని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పైప్లైన్ మరమ్మత్తు కోసం వెల్డింగ్ చేయవలసి ఉందని వారు తెలిపారు. కావున ప్రజలు సహకరించవలసినదిగా వారు కోరారు.

# కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రాబోతున్నది

### - కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రంగన అశ్వర్థ నారాయణ



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రాబోవుతున్నదని ప్రత్యేక హెూదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు రంగన్న అశ్వత్థ నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిలను పిసిసి అధ్యక్షురాలిగా నియమించడం శుభ పరిమాణం అని తెలిపారు. అదేవిధంగా గిడుగు రుద్రరాజును సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించడం సంతోషదాయకమని తెలిపారు. త్వరలో 52మంది మాజీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, షర్మిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరుగుతోందని తెలిపారు. అదేవిధంగా ధర్మవరం నియోజకవర్గానికి వైఎస్ షర్మిల అని పిలిపించి ఇక్కడ చేనేత కార్మికుల ఇబ్బందులను ప్రత్యక్షంగా చూపించడం జరుగుతుందని, సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రైతులకు రుణమాఫీ నిరుద్యోగ సమస్య తదితర వాటిని పొందపరచడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తీసుకోరాలేకపోయారని, రాష్ట్రానికి రాజధాని కూడా ఏర్పాటు చేయకపోవడం ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు అని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని అయిన వెంటనే ప్రత్యేక హెూదాపై తొలి సంతకం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షమీవుల్ల, మైనారిటీ పట్టణ అధ్యక్షులు కరీం, డిసిసి డైరెక్టర్ సయ్యద్ సాహిర్, జనరల్ సెక్రెటరీ మునాఫ్ లు పాల్గొన్నారు.

# నేడు నందమూరి తారక రామారావు వర్ధంతి

### -తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయండి...

### -హాజరుకానున్న మాజీ మంత్రి పరిటాల సునీత..



**రామగిరి మేజర్ న్యూస్ :** తెలుగుజాతి గొప్పదనాన్ని దశదిశల వ్యాపింపజేసిన విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, ఆంధ్రుల ఆరాధ్య దైవం, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కీర్తిశేషులు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా నేడు రామగిరి లోని తెదేపా కార్యాలయంలో ఉదయం తొమ్మిది గంటలకు నందమూరి తారకరామారావు కి ఘనంగా నివాళులర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు పరిటాల సునీతమ్మ విచ్చేయుచున్నారు అని మండల కన్వీనర్ సుధాకర్ ,మండల ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు తెలిపారు. వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించి రామగిరి గవర్నమెంట్ ఆసుపత్రిలో పళ్ళు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించి ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమమునకు మండలంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

# సీమంతంకు హాజరైన సవితమ్మ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలం చాలకూరు గ్రామంలో తెదేపా కార్యకర్త శివకుమార్ భార్య సీమంతంకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ హాజరై దీవించారు. అనంతరం తెదేపా కార్యకర్త రమేష్ కుమార్తె నామకరణంకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకటరమణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆంజనేయులు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, తలారి శ్రీరాములు, అంజినప్ప, ఐ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి మంజునాథ్, హనుమంతు, తలారి రామంజి నాగరాజు, మద్దిలేటి, నరేష్, రమేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# తమ 11 డిమాండ్లు వెంటనే నెరవేర్చాలి

### - ప్రభుత్వానికి అంగన్‌వాడీల డిమాండ్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల కేంద్రంలో అంగన్వాడిల నిరవధిక సమ్మె కొనసాగుతోంది. బుధవారం స్థానిక సాయిబాబా గుడి ప్రాంగణం నుండి మణికంఠ కాలనీలోని ఐసిడియస్ కార్యాలయం వరకు ర్యాలీగ వెళ్ళారు. తమ కష్టాన్ని గుర్తించాలని, వెంటనే తమ డిమాండ్లు తీర్చాలంటు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలకు సిపియం పార్టీ నాయకులు పెద్దన్న మద్దతు ఇచ్చారు.

# మంత్రి ఉషశ్రీ చరణ్‌కు ఘనస్వాగతం



**రొద్దం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి పెనుకొండ సమన్వయకర్త, ఉషశ్రీ చరణ్ రొద్దం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. ప్రతి గ్రామంలోనూ పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున బాణాసంచ పేల్చారు. పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించి జగనన్న సంక్షేమ పాలన మళ్లీ రావాలని ప్రార్థించారు. నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామాలలో ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మళ్లీ సంక్షేమ పాలన రావాలని జగనన్న ముఖ్యమంత్రి కావాలని ఫ్యాను గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మ అకులప్ప, ఎంపీపీ చంద్రశేఖర్, బి నారాయణ రెడ్డి, కలిపి శ్రీనివాసులు మారుతి రెడ్డి రాజారెడ్డి, ముఖ్య నాయకులు, సి నారాయణ రెడ్డి, పుష్పం సుధాకర్ రెడ్డి, వి మహేష్ రెడ్డి, ఎన్ నారాయణరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## సోమగట్టుపల్లెలో అయోధ్య రాముని అక్షింతల వితరణ



నల్లమాడ, మేజర్ న్యూస్: మండలం లోని సోమ గట్టుపల్లి లో అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ట అక్షింతలు శ్రీరామ లా దేవాలయం లో ఉంచి పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ నాగ భూషణ నాయు డు , ఎల్ఐసి రమణ,గ్రామ పెద్దలు మాట్లా డుతూ దాదాపు 450 సంవ త్సరాలుగా అయోధ్య రాముని ఆలయ నిర్మా ణం కోసం ఎదురు చూశాము, ఆ భగవం తుడు శ్రీ అయోధ్య రాముని కరుణతో జనవరి 22 తేదీన అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ట జరుగు తుంది. ఆ రోజు ప్రజలు అయోధ్య రామ అక్షింతలు పూజ గది లో ఉంచి పూజలు చేసిన తర్వాత కుటుం బ సభ్యులు అక్షింతలు వేసుకొని ఏ శుభ కార్యక్రమం జరిగిన పండుగలు జరిగిన అక్షింతలు వేసుకో వాలని తెలిపారు. అనంతరం గ్రామంలో భజనలతో అయోధ్య రామని చిత్రపటాన్ని ఊరేగించారు. ప్రజలు అందరూ పాల్గొని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగభూషణం నాయుడు, ఎల్ఐసి రమణ, ఎస్ సూర్యనారాయణ రెడ్డి, గంగిరెడ్డి ఎస్ ,శేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి ,చిన్నాదేవి, అమరావతి, జానకమ్మ శివమ్మ నీలమ్మ, భక్తు లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ర్యాలీలో పట్టు రైతులు పాల్గొనాలి



రొళ్ల, మేజర్ న్యూస్ : మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి పట్టు రైతులు గురువారం హిందూపురంలో జరిగే ర్యాలీ కార్యక్ర మానికి పాల్గొని విజయవంతం చేయా లని యూనియన్ నాయకులు కోరారు. బుధవారం పట్టు గూళ్ళ మార్కెట్ వద్ద జరిగిన సమ్మెకు అగళి మండలం నుండి వివిధ గ్రామాల నుండి ఎక్కువ మంది రైతులు పాల్గొని విజయవంతం చేశారు. అందుకు యూనియన్ నాయకులు ధన్యవాదములు తెలిపారు. అమరాపురం, గుడిబండ మండలం నుంచి రైతులు పాల్గొన లేదు. దింతో యూనియన్ నాయకులు ఒకింత అసహనం వ్యక్తం చేశారు.గురువారం పట్టణం జరిగే ర్యాలీ కార్యక్రమానికైనా ఎక్కువ మంది రైతులు ఈ మండలాల నుండి పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ర్యాలీ కార్యక్రమానికి హిందూపురం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ గా ఉన్న మనోహర్ రైతులకు సమ్మె లో తన మద్దతు తెలిపారు. అలానే ర్యాలీ కార్యక్రమం లో పాల్గొంటానని హామీ ఇచ్చారు. రైతులకు ఎల్లా వేళల అండగా ఉంటానని రైతులకు భరోసా కల్పించారు. ఇన్సెంటివ్ బకాయిలు ప్రభుత్వం మనకు విడుదల చేసేదాకా ఈ పోరాటం ఆగదని యూనియన్ నాయకులు తెలిపారు. రోజురోజుకు ఉధృతంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా రైతులు అందరూ గమనించి శాంతియుతంగా సౌమ్యంగా మనము ప్రభుత్వానికి తెలియజేయవలసిందిగా అందరికీ పేరుపేరునా మనవి చేశారు.

## జేఎన్టీయూ అనంతపురం వీసీగా జీవీఆర్ శ్రీనివాసరావు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జె .ఎన్ టి.యు కొత్త వైస్ ఛాన్స్ లర్ గా ప్రొఫెసర్ జివిఆర్ శ్రీనివాస్ రావు... అనంతపురం జే ఎన్ టి యు నూతన వైస్ ఛాన్స్ లర్ గా జివిఆర్ శ్రీనివాసరావు నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామల రావు ఆదేశాలు ఇచ్చారు. చాన్స్ లర్ గా ఉన్న గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదముద్ర వేశారు. జివిఆర్ శ్రీనివాసరావు విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీలో సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్ లో పనిచేస్తున్నారు. ఆయన అనంతపురం జే.ఎన్.టి.యు వైస్ ఛాన్స్ లర్ గా నియమితులయ్యారు. గురువారం నుంచి మూడేళ్ల పాటు శ్రీనివాసరావు ఆ పదవిలో కొనసాగుతారు.

## దాడి కేసులో ఇరువురు కి జైలు శిక్ష విధింపు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దామామాండ్లపల్లి వద్ద అమడ గూరు మండలానికి చెందిన హరికృష్ణపై 2016 జూన్ 19న దాడి చేసిన కేసులో దామా వాండ్ల పల్లి కి చెందిన తిరుపాలు, శేఖర్ శ్రీనివాస లకు ఏడాది పాటు సాధారణ దేవీ శిక్ష 3000 జరిమా నాను జిల్లా కోర్టు శిక్ష విధించినట్లు ఎస్సై లింగన్న తెలిపారు.

## పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడపత్రి పట్టణంలోని 26వ వార్డు నందు బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పర్యటించారు. ఆయన వార్డులో పర్యటిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులో ప్రజలను పలకరిస్తూప్రభుత్వం పథకాలు ప్రజలకు లబ్ధి పొందుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే లక్ష్యం అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవడం చాలా అవసరం అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైయస్సార్ సిపి పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావా లన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## 19 నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే దుద్దుకుంట పర్యటన

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : డాక్టర్ వైయస్సార్ రైతు విజయ సంకల్ప పాదయాత్ర ఈనెల 19 నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పాదయాత్ర చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పాదయాత్ర రూట్ మ్యాప్ ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఈ పాదయాత్ర లో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి పాల్గొని నల్లగొండ రిజర్వాయర్ వద్ద పైలాన్ని ఆవిష్కరించి మంత్రి ప్రారంభిస్తారు అన్నారు. నల్లమాడ మండలంలో దేవర గుళ్ళు వద్ద భూమి పూజ చేసి ప్రారంభిస్తారు అన్నారు. ప్రధానంగా 193 చెరువు నింపడానికి ప్రభుత్వం 864 కోట్లు మంజూరు చేసి జీవో విడుదల చేసిన నేపథ్యంలో ఈ విజయ సంకల్పయాత్ర కొనసాగుతుందని ఆ ప్రకటనలో తెలిపారు. 19న నల్లమాడ మండలం యనమల వారి పల్లి కోటర్స్ నుంచి ఈ పాదయాత్ర ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు. రెండవ రోజు నల్లమాడ మండలం కురుమల నుంచి పాదయాత్ర మొదలుపెడతారు. అదేరోజు ఓడిసి మండల కేంద్రానికి చేరుకుంటారు. అక్కడి నుంచి దోన్ని కోట కు చేరుకొని మధ్యాహ్నం ఒంటిగంటకు ఆమడగూరు మండలంలోని వెంకటనారాయణ పల్లి క్రాస్ వద్దకు చేరుకుంటారు. మూడవరోజు మండల కేంద్రమైన అమడగూరుకు చేరుకుంటారు. నాల్గవ రోజు 22న ఆమడగూరు నుంచి పాదయాత్ర కొనసాగిస్తూ అదే రోజు ఓడి చెరువుకు చేరుకుంటారు. ఐదవ రోజు ఒడిసి మండల కేంద్రంలోని గ్రామాల మీదుగా పుట్టపర్తి గ్రామీణ ప్రాంతాలకు చేరుకుంటారు. ఆరవ రోజు పెడపల్లి నుంచి ప్రారంభించి కొత్త నిడుమామిడి కి చేరుకుంటారు. ఏడవ రోజు అక్కడ నుంచి పాదయాత్ర ప్రారంభిస్తూ కొత్తచెరువు మండలంలోని తలమార్లకు చేరుకుంటారన్నారు. 8వ రోజు కొత్తచెరువు మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించి మండల కేంద్రమైన కొత్తచెరువుకు చేరుకుని అక్కడి నుంచి బుక్కపట్నం జానకంపల్లి కర్ణాటక నాగయ్య పల్లికి చేరుకుంటారన్నారు. తొమ్మిదవ రోజు వీర చిన్నయ్య గారి పల్లి నుంచి వెంగళమ్మ చెరువు చెర్లోపల్లి కి చేరుకుంటారన్నారు. దీంతో పాదయాత్ర ముగుస్తుందన్నారు. చెర్లోపల్లి లో భారీ బహిరంగ సభతో ఈ యాత్ర ముగుస్తుందన్నారు. మొత్తం నియోజకవర్గంలో 163.1 కిలోమీటర్లు ఈ పాదయాత్ర సాగుతుంది. మొత్తం 13 గ్రామాల మీదుగా ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు.

## ఏపీసిసి అధ్యక్షురాలుగా షర్మిల నియామకంపై కాంగ్రెస్ నాయకులు సంబరాలు

**– ఏపీ సిసి ప్రధాన కార్యదర్శి షానవాజ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**



కదిరి, మేజర్ న్యూస్ : దివంగత నేత వైయస్ రాజెఖరరెడ్డి ముద్దుల బిడ్డ వైఎస్ షర్మిల ను ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా నియమించడం పట్ల కదిరిలో బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో సంబ రాలు నిర్వహించారు. కదిరి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి, మున్సిపల్ కార్యా లయం వద్దనున్న రాజశేఖర్ రెడ్డి విగ్ర హానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ జెండాలను కట్టి ఆయనకు నివాళు లర్పించారు. షాన వాజ్ మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ము మ్మాటికి కాంగ్రెస్ పార్టీకి చెందిన నేత అని కాంగ్రెస్ పార్టీ సిద్ధాం తాల పట్ల క్రమశిక్షణ నేత అంటూ కొని యాడారు. రాజశేఖర్ రెడ్డి చివరి కోరిక అయిన రాహుల్ గాంధీని దేశానికి ప్రధానమంత్రి కావాలని ఆయన బ్రతికున్న రోజులంతా చెప్పే వారిని ఆయన ఆశ యాన్ని నెరవేరుస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మో హన్ రెడ్డి తన తండ్రి వ్యతిరేకించిన భార తీయ జనతా పార్టీతో కుమ్మక్కయి, తండ్రి ఆశయాలను తుంగ లోతిక్కినాడని, రాష్ట్ర ప్రజలను మోసం చేశా డని తండ్రి యొక్క ఆశ యాలను గౌరవించి అన్న చేతిలో మోస పోయి ఎలాగైనా రాహుల్ గాంధీని ఈ దేశానికి ప్రధానమంత్రి చేయడమే తన తండ్రి ఆశయమని మరి తన తండ్రి ఆసయాన్ని నెరవేర్చడం కోసమే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి పీసీసీ పగ్గాలను చేపట్టినటువంటి షర్మిలమ్మకు శుభా కాంక్షలు తెలియజే స్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరూ కూడా రాజశేఖర్ రెడ్డి బిడ్డను ఆశీర్వదిం చాలని ఆమెకు తోడు గా నిలవాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ కర్ణా టకలో వలె మన రాష్ట్రంలో కూడా 10 గ్యారెంటీలను అమలు చేస్తారని తద్వారా రాష్ట్ర ప్రజలు సుఖసం తోషాలతో జీవిస్తారని తెలియజేస్తూ కదిరి నియోజకవర్గంలో షర్మిలమ్మ, రఘువీరా రెడ్డి ల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని అధి కారంలోకి తీసుకుని వచ్చే విధంగా దృఢ మైన సంకల్పంతో పని చేస్తామని తెలియ జేశారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అష్రఫ్, డిసిసి ప్రధాన కార్యదర్శి అమీర్ సాబ్, ఎన్ ఎస్ వి ఐ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్, అల్లాబకాష్, ఖాదర్ భాషా, బాబా ఫక్రుద్దీన్, నాగేంద్ర, పహీం, షోఖత్ అలీ ఖాన్, మహేంద్ర, నాగరా జు, బాబ్జాను, అక్బర్, మసీఉల్ల తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు నిరసన ర్యాలీ




ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని భావిస్తున్న హిట్ అండ్ రన్ 10 సంవత్సరాలు పాటు జైలు శిక్ష ఏడు లక్షల రూపాయల జరిమానా వలన డ్రైవర్ల జీవితాలు పూర్తిగా అంధకారంలోకి వెళ్తాయని బుధవారం మండల కేంద్రంలో ఆల్ ఆంధ్ర డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ సత్యసాయి జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో డ్రైవర్లు నిరస న ర్యాలీ చేపట్టారు. ఈ చట్టం కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాం డ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరిం చారు. అనంతరం తాసిల్దార్ కి వింత పత్రం సమర్పించారు. కార్యక్రమంలో డ్రైవర్లు వెంకటశివ, రహం తుల్లా, చిరంజీవి, ఉత్తప్ప శివకృష్ణ, శ్రీనివాసులు,సురేష్, సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతువిజయ సంకల్ప పాదయాత్రను విజయవంతం చేయండి

**–అంకిరెడ్డి గంగిరెడ్డి పిలుపు**

నల్లమాడ, మేజర్ న్యూస్ : రైతన్నల సంకల్పం నెరవేరబోతున్న శుభ తరుణంలో ఎన్నో ఏళ్లుగా ఎంతోమంది పాలకులు చేయలేన టువంటి పనులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో పుట్టపర్తి నియోజకవర్గం లో పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతన్నల కల సహకారం కాబోతు న్నందుకు గర్విస్తూ 193 చెరువులకు ప్రణాళికను సిద్ధం చేసి వాటి నిర్మాణాల కోసం ఎన్నో వ్యయ ప్రయా సాలు పడి నేడు రైత న్నల భూములకు నీరు అందించడం కోసం పచ్చని భూములు కళ కళలాడం కోసం వైయ స్సార్ రైతు విజయ సంకల్ప యాత్రను నిర్వహిస్తున్నట్లు సింగిల్ విండో అధ్యక్షులు అంకిరెడ్డి గంగిరెడ్డి తెలిపారు. మండలం లోని నల్ల గొండ ఏనుముల వారిపల్లి వద్ద ఉన్న నల్లగొండ రిజర్వాయర్ ప్రాజెక్టు 193 చెరువు లకు నీరు అందించే బృహత్తరమైన కార్యక్రమాన్ని నియో జకవర్గ శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 19 నుండి ప్రారంభం కానున్న రైతు సంకల్ప పాదయాత్రను విజయ వంతం చేయాలని సహకార సంఘం అధ్యక్షుడు అంకిరెడ్డి గంగిరెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోనే ఆరు మండలాలను కలుపుతూ ఈ పాద యాత్రను చేపట్టడం జరుగుతుందన్నారు. 864 కోట్లతో ఈ ప్రాజె క్టు పూర్తి చేయడానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోనే 164 కిలోమీటర్లు పాదయాత్రను నల్ల గొండ ఏనుములు వారి పల్లి నుంచి ప్రారం భించి ఓబులదేవ చెరువు, ఆమడగూరు, బుక్కపట్నం, కొత్త చెరువు, పుట్టపర్తి మండలాల మీదుగా ఈ పాదయాత్ర తొమ్మిది రోజులు పాటు కొనసాగు తుం దని తెలిపారు. వెంగళమ్మ,చెర్లోపల్లి వద్ద ముగింపు భారీ బహిరంగ సభ ఈనెల 27న నిర్వహించినట్లు తెలిపారు.అందుకోసం పాదయాత్ర 9 రోజులు పాటు వైఎస్ఆర్సిపి నాయకులు రైతులు కార్యకర్తలు పాల్గొని పాదయాత్ర కార్య క్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.



# 18న సామాజిక సమతా సంకల్పంలో భాగంగా వివిధ కార్యక్రమాల నిర్వహణ

**– జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** సామాజిక సమతా సంకల్పంలో భాగంగా జిల్లాలో ఈనెల 18వ తేదీన వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జన్ భాగిదరి కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 18వ తేదీన గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించే మారథాన్, మానవహారాలు, రక్తదాన శిబిరాలు, ఫోటో ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలు, జిల్లా సమావేశం కార్యక్ర మాల్లో ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 19వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విజయవాడలోని స్వరాజ్ మైదాన్ లో 125 అడుగుల డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారన్నారు. ఇందులో భాగంగా ఈనెల 9వ తేదీ నుంచి 19 వరకు జిల్లాలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుం డగా, అందులో భాగంగా ఇప్పటివరకు జిల్లాలోని గ్రా మ, వార్డు సచివాలయాల పరిధిలో సిటిజెన్ల రిజిస్ట్రేషన్,




డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల కు పూల మాలలు వేయడం, ఫ్లెక్సీ బోర్డుపై సంతకాలు చేయడం, ఈనెల 17వ తేదీన డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు సుందరీకరణ , పూలమాల వేయడం లాంటి కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందన్నారు.

18వ తేదీన గురువారం ఉదయం 7 గంటలకు అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ నుంచి డా.బి. ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు మారథాన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఉదయం 9 గంటల నుంచి 10 వరకు అన్ని గ్రామీణ , పట్టణ ప్రాంతాలలో మానవహారాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నగరంలోని ఎస్.ఎస్.బి.ఎన్ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ భవనంలో జిల్లా స్థాయి ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు (డా. బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రపై సాంప్రదాయ సంగీతం నృత్యం, పద్య పఠనం, పెయింటింగ్ ప్రదర్శనలు, డాక్యుమెంటరీ మరియు లఘు చిత్రాల ప్రదర్శన) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 19వ తేదీన 125 అడుగుల డా.బి. ఆర్.అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారని, ఈ కార్యక్రమాన్ని అనంతపురం కలెక్టర్ లోని రెవెన్యూ భవనంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 6301107116

# గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

**– జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్**

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ఈనెల 26వ తేదీన నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, డిఆర్ఓ గాయత్రి దేవి, ఎఎస్పీ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలకు సకాలంలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఆయా శాఖల అధికారులు వారి కేటాయించిన బాధ్యతలను సజావుగా నిర్వర్తించాలన్నారు. ప్రభుత్వ పథకాలు తెలియజేసేలా శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని, అతిథులకు కుర్చీల ఏర్పాటు, కార్యక్రమానికి వచ్చే



వారికి తాగునీటి ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లను త్వరితగతిన చేపట్టాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో గ్రంధి వెంకటేష్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా. పాల్ రవికుమార్, ఐ అండ్ పీఆర్ డిఐపీఆర్ఓ గురుస్వామి శెట్టి, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, డిఎస్ఓ శోభారాణి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజారావు, సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్, చేనేత జౌళి శాఖ ఏడి అప్పాజీ, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వరరెడ్డి, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఎస్డీసి వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఆర్అండ్బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, డిటిసి వీర్రాజు, డిఈఓ నాగరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు

# జగనన్న ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

**– కమిషనర్ మేఘ స్వరూప్**

అనంతపురం కార్పొరేషన్ , మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ మేఘ స్వరూప్ ప్రజలకు పిలుపునిచ్చారు.



బుధవారం నగరంలో బుడ్డప్ప నగర్‌లో జరుగుతున్న వైద్య శిబిరాన్ని కమిషనర్ పరిశీలించారు. ఓపీ సేవలు ఎంత మంది వినియోగించుకున్నారు, ఎంతమందిని జిల్లా, నెట్ వర్క్ ఆస్పత్రులకు రెఫెర్ చేశారని సంబంధిత వైద్యులను ఆరా తీశారు. నగరంలో వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాల పై అరా తీశారు. నగరంలో మొత్తం 10 పట్టణ ఆరోగ్య కేంద్రలున్నాయని, నూతనంగా 6 కొత్త వాటిని ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో అందిస్తున్న సేవలపై డీఐఓ డాక్టర్ యుగంధర్, అదనపు కమిషనర్ రమణా రెడ్డి కమిషనర్ కు వివరించారు. శిబిరాలకు వచ్చే వారికి స్క్రీనింగ్ పక్కగా చేపట్టాలనీ వైద్యులను కమిషనర్ ఆదేశించారు.

# అభివృద్ధి, సంక్షేమం.. చంద్రబాబుతోనే సాధ్యం

**– ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం.. – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత**

**రామగిరి మేజర్ న్యూస్:** ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మాజీ మంత్రి పరిటాల సునీత తెలిపారు. బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం రామగిరి మండలం మాదాపురం పంచాయతీ పరిధిలోని కొత్తగాదిగకుంట గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి వెళ్తూ సంక్షేమ పథకాల లబ్ధి గురించి వివరించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి మినీ మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను ప్రతి ఇంటి వద్ద అందజేసి ఏ ఇంట ఎన్ని సంక్షేమ పథకాలు అందుతాయన్నది వివరించే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా మినీ మేనిఫెస్టోలో ఉన్నటువంటి మహిళలకు సంబంధించిన పథకాల గురించి ఎక్కువగా ప్రచారం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ అమ్మకి వందనం, అలాగే ప్రతి నెల 1500 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నట్లు వివరించారు. అలాగే రైతులకు ప్రతి ఏటా 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో ప్రజలు తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే కచ్చితంగా రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి ఎకరా నీటితో తడిచేదన్నారు. వైసిపి పాలనలో ప్రాజెక్టులు ముందుకు సాగడం లేదు. వ్యవసాయం రైతులకు భారంగా మారిందని వ్యాఖ్యానించారు. ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోలేని దుస్థితిలో ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం ఉందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో 5వేల కోట్ల రూపాయలతో



అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. మరోసారి ఇలాంటి పాలన రాకుండా ప్రజలు చైతన్యంతో వ్యవహరించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో చంద్రబాబు మాత్రమే కాపాడగలరని ఆమె అభిప్రాయపడ్డారు. రాప్తాడుతో పాటు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరబోతోందని.. వైసీపీకి ఇక మూడు నెలలు మాత్రమే గడువు ఉందని ఆమె కామెంట్ చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం చెబుతున్న ప్రతి హామీని నెరవేరుస్తుందని సునీత స్పష్టం చేశారు...ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, మండల కన్వీనర్ సుధాకర్, టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు, మాదాపురం శంకర్, స్థానిక సర్పంచ్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతి విజయవంతం చేయండి..

గార్లదిన్నె మేజర్ న్యూస్ : సమాజమే దేవాలయం పేద ప్రజలే దేవుళ్ళు అనే సంకల్పంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజాకర్షితమైన అనేక సంక్షేమ పథకాలతో స్ఫూర్తిదాయకమైన పాలనందించి పేదోడి గుండెల్లో ఎప్పటికీ చిరస్మరణీయులైన విశ్వవిఖ్యాత నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు కు ముఖ్యఅతిథిగా ముంటి మడుగు కేశవరెడ్డి హాజరవుతారని మండల కన్వీనర్ పాండు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సర్కిల్ నందు ఎన్టీఆర్ వర్ధంతి ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విచ్చేసి విజయవంతం చేయాలని మండల కన్వీనర్ పాండు తెలిపారు.

# పుస్తకాలు మోసే వయసులో పుస్తెల భారం వద్దు





**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలం తిప్పేపల్లి గ్రామంలో ఆర్ డిటి, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'బాల్య వివాహాలు అరికడదాం – ఆడబిడ్డలను కాపాడుదాం' అనే కార్యక్రమం టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంబదూరు ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని శ్రమతి వనజ అక్కమ్మ విచ్చేయడం జరిగింది. కంబదూరు ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని శ్రమతి వనజ అక్కమ్మ మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానశిక, శారీరక ఒత్తిడికి గురి కావడం మరియు ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలుపుతూ ఆడ పిల్లలకు 18సంవత్సరాలు, మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహ ప్రయత్నాలు చేయడం ఉత్తమము అని తెలియజేశారు. అలా కాకుండా బాల్య వివాహం చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం చేసుకున్న, నిర్వహించిన, సహకరించిన మరియు హాజరైన ప్రతి ఒక్కరూ శిక్షార్హులు, ఇందుకు గాను రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా లేదా రెండు విదింప బడుతాయి అని తెలియజేస్తూ ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100 మరియు 112 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేస్తూ ప్రభుత్వము మరియు స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పని చేసినపుడే బాల్య వివాహ వ్యవస్థను రూపు మాపవచ్చునని వారు తెలిపారు. ఆర్‌డిటి టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ సమాజంలో బాలల పట్ల వివక్షత తీవ్రరూపం దాల్చిందని బాల్య వివాహాలు, బాలలపై లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని బాలలను మరియు వారికున్న హక్కులను ( జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు మరియు భాగస్వామ్యపు హక్కు ) కాపాడవలసిన భాద్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని తెలియజేశారు అందులో బాగాగంగా ఆర్‌డిటి సంస్థ కర్ణాటక సరిహద్దు మండలాల్లో ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం ముందస్తు చర్యగా గ్రామ స్థాయిలో మరియు పాఠశాల, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అందులో ముఖ్యంగా బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు, మంచి స్పర్శ మరియు చెడు స్పర్శ వలన కలిగే అనర్థాలను లఘు చిత్రాల ద్వారా తల్లిదండ్రులకు మరియు చిన్నారులకు అర్థమెయ్యే విధంగా అవగాహన కల్పిస్తున్నామని కాబట్టి అమ్మాయిలు తల్లిదండ్రులకు నమ్మకాన్ని ఇస్తూ చదువు మీద దృష్టి పెట్టి బాగా చదువుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిటి సిబ్బంది రవి కుమార్, వైద్య సిబ్బంది విజయమ్మ పాల్గొన్నారు.

# అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించి బెదిరించడం దుర్మార్గం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అంగన్వాడీల అపరిష్కృత న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడంలో జగన్ సర్కారు విఫలమైందని, సమ్మె చేస్తున్న తమపై ఎస్మా ప్రయోగించి బెదిరించడం దారుణమైన చర్యగా ఏపీ అంగన్వాడి హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు కె. ధనలక్ష్మి, పుశ్వేత నాగు, జ్యోతి మండిపడ్డారు. అంగన్వాడీలు తమ వేతనాలు పెంచాలని కోరుతూ స్థానిక రిజిస్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారంతో 37వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ అంగన్వాడీలకు ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ గతేడాది డిసెంబర్ 12 నుంచి సమ్మెలో పాల్గొన్నట్లు తెలిపారు. సమ్మె కాలంలో తామంతా ఎన్నో అవమానాలు, ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా తమ వేతనాలు పెంచాలని కోరుతున్నట్లు గుర్తు చేశారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. అనంతపురం కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీల నిరసన శిబిరాన్ని గుర్తు తెలియని వ్యక్తులు రెండు రోజుల క్రితం తెల్లవారుజామున నిప్పు పెట్టారని, అధికార పార్టీ నాయకులే ఈ పని చేయించారని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు పరిధిలోని ఐదు మండలాల నుంచి భారీగా తరలివచ్చిన అంగన్వాడీలు, సహాయకులు దీక్షా శిబిరం నుంచి కవిత హోటల్ సర్కిల్ వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పెద్ద సంఖ్యలో ఐసిడిఎస్ కార్యాలయానికి చేరుకున్న అంగన్వాడీలు అక్కడ ప్రభుత్వం వారికి అందించిన నోటీసులకు సంబంధించి వివరణ ఇస్తూ సంబంధిత వినతిని అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి ముఖ్యమంత్రి జగన్ అంగన్వాడీల పట్ల దుర్మార్గంగా వ్యవహరించడం తగదని విమర్శించారు. తక్షణమే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ సభ్యులు గాయత్రి బాయ్, నాగమణి, వరలక్ష్మి, ఝాన్సీ, రంగమ్మ, చాముండేశ్వరి, సావిత్రి, సరస్వతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య యాత్రకు సంఘీభావం



**యాడికి, మేజర్ న్యూస్ :** అసమర్థ పాలన పై ప్రజలు విసిగిపోయారని అంటూ టిడిపి నాయకులు ఆరోపణలు చేశారు. మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 17 నుంచి 30 వరకు యువ చైతన్య బస్సు యాత్ర పెద్దవడుగూరు మండలం నిర్వహిస్తున్నట్లు అందుకు బుధవారం యాడికి మండల టిడిపి నాయకులు స్థానిక వేములపాడు జాతీయ రహదారి వద్ద సంఘీభావం తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ జగన్ పరిపాలనపై ప్రజలు విసుకు చెందారని ఇటువంటి పాలన మాకు వద్దు అంటూ వారు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో అస్మిత్ రెడ్డి గెలుపు ఖాయమని ఎందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని వారు అన్నారు. ఏది ఏమైనా జగన్ పరిపాలన ఒక తలనొప్పిగా మారింది అన్నారు. ఈ కార్యక్రమంలో నంబర్ వన్ కాంట్రాక్టర్ చవా గోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ రంగయ్య, రాష్ట్ర వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు దేరంగుల నాగ శేఖర్ , జిల్లా అధ్యక్షుడు మధురాజు, నాగముని రెడ్డి, దడియాల ఆది, త్రినాథ్ రెడ్డి, పి చరణ్, ఏపీ ఫైబర్ నెట్వర్క్ అలవకుండా చందు తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థతతో ఉన్న డిసిసి కార్యదర్శి

# ఇంద్రావతి ఓబులేసుకు పరామర్శ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఇంద్రావతి ఓబులేసు అనారోగ్యంతో అస్వస్థతకు గురై చికిత్స కోసం స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ పొడపాటి రామానాయుడు ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. బుధవారం పట్టణంలోని ఎన్ జె ఆర్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న డిసిసి కార్యదర్శి ఓబులేసును పొడపాటి రామానాయుడు, ఏపీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము తో కలిసి పరామర్శించారు. ఆయన అనారోగ్యం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఇంద్రావతి ఓబులేసుకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఆయన అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని కాంగ్రెస్ నాయకులు ఆకాంక్షించారు.

## దివంగత ఎన్టీఆర్ వర్ధంతికి తరలిరండి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దివంగత ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రి, తేదేపా వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతికి మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు తరలిరావాలని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవినేని పురుషోత్తం బుధవారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. ప్రజాబద్ధుల కమిటీ చైర్మన్, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు స్థానిక తేదేపా కార్యాలయంలో నేడు (గురువారం) దివంగత ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించనున్నట్లు తెలిపారు.

# దళితులపై దాడులు, దౌర్జన్యాలు ఇంకెన్నాళ్లు - ఎమ్మార్పీఎస్ టైగర్ వన్నూరుస్వామి మాదిగ



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** దళితులపై దాడులు, దౌర్జన్యాలు ఇంకెన్నాళ్లు అని ఎమ్మార్పీఎస్ టైగర్ వన్నూరుస్వామి మాదిగ విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం వచ్చి ఏళ్ళు గడుస్తున్న నేటికీ దళిత, అణగారిన వర్గాల ప్రజలకు స్వతంత్రం రాలేదని, అగ్రకుల పెద్దదారుల చేతుల్లో నలిగిపోతూ తరచూ దళితులపైన, దళిత మహిళలపైన హత్యలు, అత్యాచారాలు, దాడులు, దౌర్జన్యాలు జరుగుతూనే ఉన్నాయని, వాటిని అరికట్టడంలో ప్రభుత్వ అధికారులు, పాలకులు పూర్తిగా విఫలమవుతున్నారన్నారు. ఇంకెన్నాళ్లీ దౌర్జన్యాలు, దాడులు అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం గుమ్మగట్ట మండలం బేలేడు గ్రామంలో 13,01,2024 వ తేదీనాడు శనివారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో హరిజన కాలనీ సమీపంలో గల అంగడి దగ్గర ఉన్న హరిజన మారాజు అనే వ్యక్తి ఒక్కడినే ఉన్నది చూసి, వ్యక్తిగత కక్షలు మనసులో ఉంచుకుని ఉద్దేశపూర్వకంగా, దౌర్జన్యంగా బోయ పూజారి హనుమంతప్ప కుమారుడు ఆంజనేయులు మోదురు పిట్టె రంగప్ప కుమారుడు ఆంజనేయులు ఇద్దరు కలిసి సమాజం సహించారని బండబూతులు మాట్లాడుతూ వచ్చినారు, నన్నెందుకు బూతు మాటలు మాట్లాడుతున్నారు అని హరిజన మారాజు అడిగినందుకు దౌర్జన్యంగా సమాజం సహించరాని విధమైన బండ బూతులు మాట్లాడుతూ కులం పేరుతో దూషించి, చెప్పుతో కొట్టి అవమానించారని, గతంలో వ్యక్తిగత కక్షలు మనసులో ఉంచుకుని, బెలేడు గ్రామ దళిత నాయకుడు రామాంజనేయులుపైన, వారి కుటుంబం పైన, కక్ష సాధింపు తో గుంపుగా మూకుమ్మడిగా 14,01,2024 తేదీ ఆదివారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో హరిజన కాలనీలో గల దళిత నాయకుడు రామాంజనేయులు ఇంటి వద్దకు దౌర్జన్యంగా 1) బోయ మాజీ సర్పంచ్ కుమారుడు బేలేడు సంజీవ, 2) బోయ రామాంజనేయులు అలియాస్ (రోశయ్య), 3) రాయంపల్లి అంజి, 4) దుబ్బ రాజు, 5) రాంప్రసాద్, 6) హనుమంతప్ప అలియాస్ (బంతోడు), 7) అంజి, మొదలగు సుమారు 15 మంది కలసి కేకలు వేస్తూ,,, సమాజం సహించాలని బండబూతులతో దౌర్జన్యంగా వేటకుడవలతో, కట్టెలతో హరిజన రామాంజనేయులు ఇంటిలోకి దూరి ఇంటిలో ఉన్న హరిజన అంజనమ్మ ను చీర కొంగు పట్టుకుని లాగుతూ నీ భర్త రామాంజనేయులు ఎక్కడ, వాడి అంతు చూస్తాము, అని దాడి చేస్తూ,, దాడిలో అంజనమ్మ తలకు కొడవలితో దాడి చేయగా బలమైన రక్త గాయమైనది. అక్కడే ఉన్న హరిజన చంద్రశేఖర్ ను కట్టెలతో దాడి చేసి, గొడవలతోపొడిచి రక్త గాయపరిచినారు, మరియు వీరాంజనేయులు, కుబేర్ లను కట్టెలతో కొట్టి వాపుడు రక్త గాయాలు చేశారని, మరల మీ తండ్రి రామాంజనేయులు ఎక్కడ, వాడి అంతు చూస్తామని విచక్షణ రహితంగా కొట్టి, వారిని భయభ్రాంతులకు గురిచేసి, కేకులు వేస్తూ వెళ్ళిపోయారని, వీరి వికృత చేష్టలకు చుట్టుపక్కల వారు బయటకు రాకుండా ఉండిపోయారు, అనంతరం స్థానికులు రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం తరలించారు. గత నాలుగు సంవత్సరాలు క్రితం పై కనబరిచిన దౌర్జన్యపరలు దళిత నాయకుడైన రామాంజనేయులు పై మూకమ్మడిగా దౌర్జన్యంగా దాడి చేసి హత్యాయత్నం చేయగా వీరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయడం కూడా జరిగింది. మరల ప్రస్తుతం కూడా దళిత నాయకుడైన రామాంజనేయులు పైన, వారి కుటుంబం పై కక్ష సాధింపుతో, హత్య చేయాలని ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని మరల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, తదితర కేసులను నమోదు చేసి, వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ అనంతపురం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరుస్వామి మాదిగ, కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షులు కుందుర్పి లక్ష్మణమూర్తి మాదిగ, కొత్తూరు ఎల్లప్ప, పులికల్లు తిమ్మప్ప, ఉపాధ్యక్షులు చింతరపల్లి గౌరయ్య మాదిగ, సెట్టూరు మండల అధ్యక్షులు మైలారప్ప మాదిగ, కుందుర్పి మండల అధ్యక్షులు కరిగానిపల్లి చంద్ర, వెంకటేశు లు, మోహన్, నాగరాజు, మొదలగువారు పత్రికా ప్రకటన చేయడం జరిగింది.

## 37వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

కదిరి టౌన్, మేజర్ న్యూస్ :



అంగన్వాడీలు చేప ట్టిన బుధవారంతో సమ్మె 37వ రోజుకు చేరుకుంది. పట్టణంలోని మున్సి పల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయ చంద్ర, ఐద్వా మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యు రాలు సాయి లక్ష్మి మాట్లాడుతూ అంగ న్వాడీలు న్యా యమైన సమస్యలు పరిష్కరిం చాలని37 రోజుల పా టు సమ్మెను కొనసా గిస్తుంటే సమ్మెను పరిష్కరిం చకపోగా సమ్మెను విచ్చినం చేయడానికి ఏస్మా చట్టాన్ని షోకాజ్ నోటీసుల ద్వారా అంగన్వాడీలను భయ పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. ఇలాంటి బెదిరింపు లకు అంగన్వాడీలు భయపడే ప్రసక్తి లేదని అన్నారు. కనీస వేతనం అమలు చేయాలని గ్రాటిటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలు కల్పిం చాలని కోరారు. అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మా బున్నీసా, చంద్రకళ, సువర్ణ, లక్ష్మీదేవి, సుజాత, రామల క్ష్మమ్మతో పాటు సిఐ టియు నాయకులు జి ఎల్ నరసింహులు, జగన్మోహన్, ముస్తాక్, ఎస్ఎఫ్ఐ నాయకులు బాబ్జాన్ పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో అవినీతిపై గవర్నర్ దృష్టి పెట్టాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సాంకేతిక విద్యకు నిలయమైన అనంతపురం జేఎన్టీయూలో అభివృద్ధి పనుల్లో జరుగుతున్న అవినీతిపై రాష్ట్ర గవర్నర్ దృష్టి పెట్టాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. యూనివర్సిటీ వద్ద బుధవారం విద్యార్థి సంఘాల నాయకులు నిరసన తెలిపి మాట్లాడుతూ యూనివర్సిటీలో నిబంధనలకు విరుద్ధంగా ప్రమోషన్లు, నూతన పనులు జరుగుతున్నాయని , ఇందులో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఐసా రాష్ట్ర అధ్యక్షులు వేమన ,పి డి ఎస్ యూ నగర అధ్యక్షులు బండారు శంకర్ ,విప్లవ యువజన సంఘం జిల్లా కన్వీనర్ మల్లికార్జున మరియు నాయకులు నాగేంద్ర ,ఇస్మాయిల్ ,కుళాయి స్వామి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కారుడ్రైవర్‌పై స్టేషన్లో ఫిర్యాదు..

మడకశిర మేజర్ న్యూస్ : మడకశిరఎమ్మెల్యే తిప్పేస్వామి కారు డ్రైవర్ ధనుపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి, కుంచిటిగ వక్కలిగ కార్పోరేషన్ చేర్మెన్ భర్త రంగే గౌడ్ అమరా పురం సర్పంచ్ వాగేష్ లు తెలియజేశారు. బుధవారం సాయంత్రం మడకశిరలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కారు డ్రైవర్ ధను కొడవలితో దాడి చేసి హత్యాయత్నం చేసే విధంగా సోషల్ మీడియా, అతను ఫేస్ బుక్ లో పోస్ట్ చేయడం పై పోలీసులకు ఫిర్యాదు చేసామని ఇలాంటి పిరికి చర్యలకు తాము భయపడే ప్రసక్తే లేదన్నారు . ఇలాంటి పిరికి చర్యలు మానుకోకపోతే మేము కూడా కన్నెర చేయాల్సి వస్తుంది జాగ్రత్త అన్నారు. ఎమ్మెల్యే ప్రోత్భలంతో ఎవరు ఇలాంటి చర్యలకు పాలు పడిన నష్టపోతారని హెచ్చరిస్తున్నానని పేర్కొన్నారు .



## శతాధి ఉత్సవం జరుపుకున్న పోలే నరసమ్మ

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తిప్పయ్యగారిపల్లి గ్రామానికి చెందిన పోలే నరసమ్మ శతాధి ఉత్స వాలను కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి ఇంటి లో తిప్పయ్య గారి పల్లి లో ఘనంగా బుధ వారం నిర్వహిం చిన ట్లుకుటుంబ సభ్యులు తెలిపారు. పోలే నరసమ్మకు సుమారు 60 మంది మునిమ నవాళ్లు, ముని మనవరాలు, కొడుకు, కూతుళ్ళ బిడ్డలు అందరూ విదేశాల నుండి తమ సొంత గ్రామాలకు సంక్రాంతి పండుగకు వచ్చి నాయనమ్మ అమ్మ మ్మకు శతాధి ఉత్సవ కార్యక్రమం నిర్వహిం చారు. కొన్నేళ్లపాటు ఆయురారోగ్యాలతో గడపాలని కోరారు. కూతుర్లు శాంతమ్మ, జయమ్మ, పద్మావతి వీరి సంతానమే 15 కుటుంబాల దాకా విస్తరించినట్లు తెలిపారు. పోలే నర సమ్మ శతాధి ఉత్స వములు కుటుంబ సభ్యుల నడుమ జరుపుకోవడం తనకు ఎంతగానో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.



## 19న ఇంజనీరింగ్ కార్మికుల చలో విజయవాడ

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలో వివిధ పనులు చేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు సమస్యల పరిష్కారానికి ఈనెల 19న చలో విజయవాడ కార్యక్రమం చేపట్టినట్లు మున్సిపల్ కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, సిఐటియు పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్ పేర్కొన్నారు. బుధవారం ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులతో మున్సిపల్ కార్యాలయం ముందు చర్చలు నడిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వివిధ పనులు చేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన జీఓ లపై విజయవాడలో రాష్ట్ర సదస్సు జరుగుతుందన్నారు. ఈ సదస్సులో రాష్ట్ర నాయకులు ఉమామహేశ్వరరావు ఆయా జిల్లాల నాయకు లు పాల్గొంటారన్నారు. అనంతరం మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులను నాయకులు కమిషనర్ రామ్ భూపాల్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ సెక్షన్ నాయకులు గణేష్, రమణ, రామదాసు, పోతలయ్య, శివ పాల్గొన్నారు.



## చేనేత కార్మికుల సమస్యలపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడాలి

**– సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణ మూర్తి**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:

చేనేత రంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఎపి చేనేత రంగం రాష్ట్ర ఇంచార్జ్ జెవివి సత్యనారాయణ డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలోని లలితకళా పరిషత్‌లో బుధవారం చేనేత రంగం నిర్మాణ మహాసభ నిర్వహిం చారు. ఈ సభకు చేనేత రంగం జిల్లా ప్రధాన కార్యదర్శి పామిశెట్టి గోవిందు అధ్యక్షత వహించగా సత్యనారాయణ తో పాటు, సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, కార్యదర్శి వర్గ సభ్యుడు రాజా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో కులాలతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రజలు చేనేత రంగంపై ఎక్కువమంది ఆధార పడి జీవిస్తున్నారన్నారు. అయితే సరైన ప్రోత్సాహం లేకపోవడంతో చేనేత ఉత్పత్తులకు గిట్టుబాటుగాక అప్పులపాలై ఎంతోమంది నేతన్న లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ధ్వజమెత్తారు. చేనేత రంగాన్ని ఆదుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులం దరూ వారానికి ఒక్కరోజు చేనేత వస్త్రాలు ధరించి విధులకు హాజరు కావాలని సర్కులర్ ఇచ్చే దమ్ము ధైర్యం నరేంద్ర మోడీకి ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి సంబంధించి జగన్మోహన్ రెడ్డి నేతన్న నేస్తం, అమ్మ ఒడి, చేయూత అంటూ చాలా పెట్టారు కాని ఒక్క రంగాన్ని ఆదుకున్నట్లు పరిస్థితి ఉందా అని ప్రభుత్వం మండి పడ్డారు.ఒక్క మగ్గానికి మాత్రమే ఇస్తానంటే పరోక్షంగా దాన్ని చంపేయడం తప్పమరొకటి లేదన్నారు. మగ్గం నేసే వారికి సంవత్సరానికి 24 వేల రూపాయలు ఇస్తానని చెప్పి సంవత్సరం సంవత్సరం కోత విధిస్తున్నరన్నారు. నూలు మీద జీఎస్టీ ఎత్తివేసి సబ్సిడీకి నూలు, ఇతర ఉప కరణాలుసరఫరా చేయాలన్నారు.ఈ నెల 20,21వ తేదీలలో గుంటూరులోని మంగళగిరిలో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి చేనేత కార్మిక రంగం జిల్లా కన్వీనర్ ఎన్. శ్రీరాములు,వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కేశవరెడ్డి, చేనేత రంగం సీనియర్ నాయకుడు నీలూరు లక్ష్మయ్య,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి వీకే కృష్ణుడు, సిపిఐ నగర సహాయ కార్యదర్శులు రమణయ్య, అల్లిపీర, అధిక సంఖ్యలో నేతన్నలు,చేనేత సంఘం నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## సాహితీ సమరాంగణ సార్వభౌముడు కృష్ణదేవరాయలు

**– కాపు సంక్షేమ సేన నాయకులు**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: తెలుగు జాతి పౌరు షాన్ని, తెలుగు సాహి త్య గొప్పదనాన్ని ప్రపం చానికి చాటి, తన పా లనలో ప్రజలకు స్వర్ణ యుగాన్ని అందించిన పాలకుడిగా, సాహితీ సమరంగనా సార్వ భౌముడిగా గుర్తింపు పొందిన మహోన్న తుడు కృష్ణదేవ రాయలని బుధవారం మండల కేంద్రంలో కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో నిర్వ హించిన కృష్ణదేవ రాయల 553 జయం తి వేడుకలలో పలు వురు వక్తలు పేర్కొ న్నారు. రాయల కాలం లో రతనాలను రాసు లుగా పోసి విక్రయిం చిన పాలన ప్రజలకు అందించారని, కృష్ణ దేవరాయల పట్ల ప్రజ లలో ఉన్న గౌరవానికి గుర్తుగా మన ప్రాంతా న్ని రాయలసీమగా సంబోధించడం జరుగు తోందన్నారు. అన్ని వర్గాల వారికి ఆయ నకు పాలనలో కల్పిం చిన సౌకర్యాలు సేవలు నేటికీ శిరోధా ర్యంగా నిలుస్తున్నాయి అన్నారు. హిందూ సామ్రాజ్యాలను కబళిం చడానికి నాటి నవాబుల అరాచకా లను ఎదుర్కొనడానికి హిందూ సామ్రాజ్య స్థాపనకు ఆయన వెలకట్టలేని సేవలం దించారన్నారు. రైతాం గ అభివృద్ధికి పెద్ద ఎత్తున చెరువులు, కాలువలు నిర్మించా రని, నాటి నాగరికత చాటేలా గొప్ప గొప్ప దేవాలయాల నిర్మాణా లను చేపట్టారని నేటికీ అవి గొప్ప కళాఖం డాలుగా ఖ్యాతి పొందుతున్నాయని తెలిపారు. కృష్ణదేవ రాయలు ఏలిన రాయ లసీమలో వారి వంశ యులైన బలిజలు నేడు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నా రన్నారు. బలిజల అభివృద్ధి సంక్షేమం కోసం అందరూ ఐక్యంగా నిలవాల న్నారు. రాజకీయ పార్టీలు బలిజలకు రాజ్యాధికారంలోకి ప్రాధాన్యత కల్పించేలా ఒత్తిడి తేవాలన్నారు. గత వైభవాన్ని సాధిం చడానికి బలిజలం దరూ ఐక్యంగా పోరాడాలన్నారు. రానున్న రోజులలో బలిజల సంక్షేమం అభివృద్ధి కోసం ఏక తాటిపై నిలవాలని కోరారు, కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో పట్టణ పురవీధులలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనం తరం బస్సు షెల్టర్ వద్ద శ్రీకృష్ణ దేవరాయల చిత్రపటాన్ని ఆవిష్క రించి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాపు సంక్షేమ సేన అధ్యక్షులు అశోక్ కుమార్, గౌరవ అధ్య క్షులు డేగల వెంకట్, ఉపాధ్యక్షులు నారా యణస్వామి, రెడ్డప్ప, కోనా చంద్రశేఖర్, బొగ్గు రాజశేఖర్, జయచంద్ర, కరుణాకర్, చంద్ర , నాగభూషణ, కే.రె డ్డప్ప, కిషోర్, బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న స్మశాన వాటిక

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:

నగరంలోని 24 వ డివిజన్ నవోదయ కాలనీలో ఉన్న హిందూ స్మశాన వాటిక చెత్తతో డంపింగ్ యార్డ్ తలపిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి కి, నగరపాలక సంస్థ పాలకులు అధికారులకు కనిపించడం లేదా అని జనసేన రాయలసీమ ఉమెన్ కోఆర్డినేటర్ పెండాల శ్రీలత ప్రశ్నించారు.బుధవారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 24వ డివిజన్ నవోదయ కాలనీలో పర్యటించి అక్కడ సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెంద్యాల శ్రీలత మాట్లాడుతూ స్థానిక మహిళలను ఎవరిని అడిగిన ఏ ఇంటికి వెళ్లిన హిందూ స్మశాన వాటికలో పెరుగుపోయిన చెత్త వ్యర్థాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాటి దుర్వాసన భరించలేక అనేకమంది శ్వాసకోశ ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రతి ఇంటికి నేల నెల150 రూపాయల చెత్త పన్ను వసూలు చేస్తున్నారని కానీ చెత్తను ఏమాత్రం తీయడం లేదని మున్సిపల్ ఉద్యోగులను అడిగితే మాకు డీజల్ కి డబ్బులు ఇవ్వడం లేద%అశీ%, అందుకే చెత్త ఇక్కడే వదులుతున్నమని సమాధానం చెప్తున్నారని ఇలా గైతే ప్రజల ఆరోగ్య పరిస్తితి ఏమి కావాలని ఆమె ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఉన్నతాధికారులు సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. వచ్చే వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమి గెలిపిస్తే సమస్యను పరిష్కరిస్తా మని తెలిపారు. ఈకార్యక్ర మంలో నగర ప్రధాన కార్యదర్శి దరాజ్ భాష ,వీర మహిళలు లక్ష్మి సరోజమ్మా,కలన, సానియా, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



## డిమాండ్లు పరిష్క రించే వరకు సమ్మె కొనసాగిస్తాం

**– అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్.**

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :

ఓబులదేవరచెరువు, నల్లమాడ, అమడ గూరు మండలాల అంగన్వాడి కార్య కర్తలు మహమ్మ దాబాద్ క్రాస్ లో సమస్యలు పరిష్కారం చేయాలని 37 రోజు లుగా సమ్మె కొనసా గిస్తున్నారు. సిఐటి యు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అంగన్వాడి సమ్మెలో భాగంగా గత 37వ రోజులుగా వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టి నిరసన తెలుపు తున్నట్లు పేర్కొన్నారు. జీవో2, ఎస్మా బెదిరిం పులకు భయపడే ప్రసక్తే లేదన్నా రు. పరిష్కారం చేసేంతవరకు మా పోరాటం ఆగదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ,అంగన్వాడి కార్మికుల రంగ మ్మ, మణిమా ల, కిష్టమ్మ, కమలమ్మ, వరలక్ష్మి,అరుణమ్మ, అనసూయ,సుకన్య,అంగన్వాడి కార్యక ర్తలు, సిఐటియు నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

## డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా గౌస్‌లాజమ్

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా కట్టుబడి గౌస్ లాజమ్(2వ సారి) ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి యన్.సి నరసిం హులు, సోమశేఖ ర్ నాయక్, వెంకట చలమయ్య, నాగ రాజు, టోపివలి, శ్రీధర్ రెడ్డి,అతావుల్లా, వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందనలు తెలి పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపా ధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, తమ ఎంపికకు కృషి చేసిన అన్ని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు రాష్ట్ర కమిటీ సభ్యు లకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలియ జేశారు.



## 37వ రోజు కొనసాగిన అంగన్వాడి కార్మికుల సమ్మె

రాయదుర్గం టౌన్ న్యూస్ : తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్మికుల సమ్మె బుధవారం 37వ రోజు కొనసాగింది. మల్లికార్జున, బంగి శివ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐసిడిఎస్ కార్యాలయం ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఏస్మా ను ప్రయోగించి అంగన్వాడి వర్కర్ల సమ్మెను నిర్వీర్యం చేసే ఆలోచన ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు. ఎస్మా చట్టం ప్రయోగించి ప్రతి ఒక్కరికి మూడు నోటీసులు పంపించడం దారుణమన్నారు. రిజిస్టర్ పోస్టు ద్వారా ఒకటి, అంగన్వాడి సెంటర్కు ఒకటి, ఐసిడిఎస్ కార్యాలయానికి ఒక్కటి ఇలా పంపించడానికి మేమేం తప్పు చేశామని వారు నిలదీశారు. నోటీసులకు బదులుగా బదులు ఇవ్వడానికి ఐసిడిఎస్ కార్యాలయం ముందు బైటాయించామని అన్నారు. 17 డిమాండ్లను పరిష్కరించమని చెబుతున్న ప్రభుత్వం కనీస వేతనం రూ, 26 వేలకు పెంచే ఆలోచన ఎందుకు తీసుకోవటం లేదని వారు ప్రశ్నించారు. ప్రధాన డిమాండ్లను పక్కనపెట్టి ఉత్తుత్తి డిమాండ్లను పరిష్కరిస్తే తగ్గేదే లేదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్త బంద్ చేయడానికి సైతం వెనకాడబోవుమని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## పవన్ కళ్యాణ్‌ను విమర్శించే అర్హత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి లేదు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను విమర్శించే అర్హత, స్థాయి వైసిపి నాయకులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి లేదని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు కుంటిమద్ది జయరాం రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన మాట్లాడుతూ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మొదట సొంత ఊరైన ముచ్చుమరి గ్రామంలో అభివృద్ధి ని చక్కబెట్టుకోవాలని సూచించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సంతూర్ లో హద్దు అరాచలకు హద్దు లేకుండా పోయిందని తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వారి జీవితాలను నాశనం చేశావని విమర్శించారు. పవన్ కళ్యాణ్ జోలికొస్తే బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి మా పార్టీ కార్యకర్తలు తగిన బుద్ధి చెప్తారని, ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు.

## జేఎన్టీయూలో పలువురు బోధన సిబ్బంది బదిలీ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జేఎన్టీయూ అనంతపురం విశ్వవిద్యాలయం లో పలువురు బోధన సిబ్బందిని బదిలీ చేస్తూ ఉపకులపతి ఆచార్య జి. రంగ జనార్ధన ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ బుధవారం ఉత్తర్వులు జారిచేశారు. ఆచార్య యస్. వసుంధరను పులివెందుల ఇంజినీరింగ్ కళాశాల నుండి అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలకు బదిలీ చేశారు.ఆచార్య యస్. నసీరాని కలికిరి ఇజినీరింగ్ కళాశాల హెచ్ ఓడిగా నియమించారు. ఆచార్య బి. లలిత కలికిరి ఇంజినీరింగ్ కళాశాల నుండి అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలకు బదిలీ చేశారు.

# ఎస్సీ ,ఎస్టీ హెచ్ఎం, ఎంఈఓలకు ప్రాధాన్యత కల్పించాలి

### – డీఈఓకు ఆ సంఘం నాయకులు విజ్ఞప్తి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జరుగుతున్న ఎస్ఎస్సి, ఇతర పరీక్షల విధి నిర్వహణ, ప్యానల్ ఇన్స్పెక్షన్ లు, సైన్స్ సెంటర్ వారి కార్యక్రమాలలో ఎస్సీ ఎస్టీ హెచ్ఎంలు, ఎంఈఓ లకు అధికారులకు తగిన ప్రాధాన్యం కల్పించాలని ఆ సంఘం నాయకులు డిఈఓ వి నాగరాజుకు బుధవారం ఆ సంఘం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ అనంతపురం, పుట్టపర్తి జిల్లాలలో 2016 నుంచి ఏర్పడి విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నడిచే అన్ని రకాల కార్యక్రమాలలోనూ తమ వంతు భాగస్వామ్యాన్ని చేయాలని కోరారు. ఇటీవల జరిగిన డిసిఇబి, డివైఈవో ప్యానల్ ఇన్స్పెక్షన్, సైన్స్ సెంటర్ కార్యక్రమాలలో ఎస్సీ ఎస్టీ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులకు తగిన ప్రాధాన్యం ఇవ్వబడలేదని డిఈవో కు వివరించారు. గత 12 సంవత్సరాలుగా అన్ని రకాల ప్రోగ్రాములలో నూ మా వంతు కృషిని ఎల్లప్పుడూ విద్యాశాఖ, సమగ్ర శిక్ష వారికి అందిస్తూ వస్తున్నామని తెలిపారు. రిపబ్లిక్ డే , ఆగస్టు 15 కార్యక్రమాలలో భాగంగా జిల్లాస్థాయిలో కలెక్టర్ ద్వారా అందించే బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డుల కేటాయింపులో జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ల ద్వారా



ఎస్సీ ఎస్టీ హెడ్మాస్టర్లకు, ఎంఈఓ1 లకు మరియు ఎంఈఓ 2 లకు అవార్డులు ఇచ్చే లా సహకరించాలని కోరారు. మహిళా ప్రధానోపాధ్యాయులు, ఇతర ఆరోగ్య కారణాలతో ఇబ్బంది పడుతున్న హెడ్మాస్టర్లకు సుదూర ప్రాంతాలలో కాకుండా అనుకూలమైన ప్రాంతాలలో ఎస్ఎస్సి డ్యూటీలను కేటాయించాలని కోరారు. ఇబ్బందిగా ఉన్నవారికి డ్యూటీ నుంచి మినహాయింపు కూడా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ హెచ్ఎం, ఎంఈఓ సంఘం నాయకులు గురు ప్రసాద్, రామచంద్ర, ఓబుల్ పతి, తదితరులు పాల్గొన్నారు.

## జై శ్రీరామ్ మోటర్ బైక్ స్టిక్కర్స్ విడుదల

ధర్మవరం టౌన్ న్యూస్ : జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల సోమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 5000 జైశ్రీరామ్ స్టిక్కర్స్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జనవరి 22వ తేదీన అయోధ్యలో శ్రీరాముని విగ్రహాల ప్రాణప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా పట్టణాల్లోనూ గ్రామాలలో ఇంటింటా అయోధ్య రామం, శ్రీ రామ నామం, అందరిలో అవేర్నెస్ కలిగించడానికి ప్రతి ఇంటి ఆడపడుచుకు, ప్రతి రైతుకు, ప్రతి పిల్లవానికి అవగాహన కల్పించడానికి యోగ అసోసియేషన్ తరపున గ్రూపులుగా ఏర్పడి బ్రేకుల్లో ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి, విశ్వహిందూ



పరిషత్ రామన్న, తిరుమలేష్, రోటరీ క్లబ్ తరపున నరేంద్ర రెడ్డి, జై సింహ, ఓంశాంతి తరపున మనోహర్ గుప్తా గారు, యోగ ఆర్గనైజర్ నరసింహులు కట్టా రవి, సుబ్బయ్య, గుర్రం వేణు, పాల్గొన్నారు.